నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
సోమవారం ఆగస్టు 19, 2024
www.navatelangana.com

ముగ్గురు ఎస్సైల బదిలీ

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:

ముగ్గురు సబ్ ఇన్స్‌పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్ ఝూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. హన్మకొండ ఎస్సై కె.శ్రవణ్‌కుమార్‌ను రాయపర్తి ఎస్‌హెచ్‌ఓగా బదిలీ చేశారు. రాయపర్తి ఎస్‌హెచ్‌ఓ వి.సందీప్‌ను వెకెన్సీ రిజర్వ్‌కు పంపారు. సిసిఎస్ వరంగల్ ఎస్సై డి.సాంబయ్యను మట్టెవాడ పోలీసు స్టేషన్‌కు బదిలీ చేశారు.

వైద్యురాలు మౌమితా దేబ్‌నాథ్ ఘటన తీవ్రంగా కలసివేసింది

రక్షించే వైద్యులపై ఇలాంటి ఘటనలు జరగడం హేయమైన చర్య

గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పిటల్ వైద్యురాలు మౌమితా దేబ్‌నాథ్ ఘటన కలసివేసిందని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నానని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్య సమాజం తలదించుకునే ఘటన అని దేశమంతా బాధిత కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. మౌమితా దేబ్‌నాథ్ దారుణ హత్య అత్యాచారం వెనుక ఉన్న నేరస్థుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలను రక్షించే గౌరవ ప్రదమైన వైద్య వృత్తిలో కొనసాగుతున్న మౌమితా దేబ్‌నాథ్ పై ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. దేశంలో ప్రతి మహిళకు అన్ని విధాలుగా రక్షణ చర్యలకోసం ప్రభుత్వాలు మరింత కఠిన శిక్షలు అమలు చేయాలని కోరారు.

వైద్యురాలిపై అత్యాచారం ఘటన అమానుషం

సీపీఐ ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-నర్సంపేట



కలకత్తాలో డాక్టర్ మౌనితను అత్యాచారం చేసి అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటన అమానుషమని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ సెంటర్‌లో సీపీఐ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో వైద్యురాలిపై అత్యాచార ఘటన పట్ల నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫమైయ్యాయన్నారు. వెంటనే దోషులను కఠినంగా శిక్షించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఐత యాకూబ్, సీపీఐ నాయకులు గడ్డం నాగరాజు, పిట్టల సతీష్, హంస మంజుల, చెటె మమత, వడ్లకొండ యశోద, ఐత శ్రీకల, కమల, అరుణ, ఎండీ.సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి నలగంటి రత్నమాల

నవతెలంగాణ-వరంగల్



పశ్చిమ బెంగాల్ కలకత్తాలోని ఆస్పత్రిలో దోషి సంజయ్ రాయ్ దుండగులు కలిసి పీజీ విద్యార్థిని డాక్టర్ మౌమితపై అతి క్రూరంగా జరిపిన సామూహిక అత్యాచారం హత్య ను అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం వరంగల్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల అన్నారు. ఆదివారం ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో ఎంజీఎం మేయిన్ గేటు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ నిరసన ధర్నాకు ఐద్వా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రంగరాజు విజయ అధ్యక్షత వహించగా ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల మాట్లాడుతూ కోల్ కత్తాలో పీజీ విద్యార్థిని డాక్టర్ మౌమితపై జరిపిన సామూహిక అత్యాచార హత్య ఘటన అమానవీయమైన చర్య అని ఈ ఘటనపై ప్రభుత్వం సిగ్గుతో తల దించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎందుకంటే మహిళలను భారతమాతలుగా నిత్యం రాజకీయ నాయకులు ప్రకటిస్తూ మహిళలకు భద్రత కల్పించకపోవడం శోచనీయమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే స్పందించి సామూహిక అత్యాచారానికి పాల్పడిన దోషులు సంజయ్ రాయ్ ఇతర దుండ గులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. మహిళలపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టాలకు పదును పెట్టాలన్నారు. డాక్టర్ మౌమిత పై అతి క్రూరంగా శరీరం మీద అంతర్గత భాగాలపై అనేక గాయాలు చేసి చిత్ర హింసలకు పాల్పడిన దుండగులను వెంటనే శిక్షించని పక్షాన ఐద్వా ప్రజా సంఘా లన్నింటిని కలుపుకొని పెద్ద ఎత్తున పోరా టాలు నిర్వహిస్తుందన్నారు. ఈనిరసన ధర్నాలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల లక్ష్మి, భాషపాక సంగీత, ఆకుల కీర్తి, ఖంపెల్లి అనిత, భవాని, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కుట్రతోనే రూ.50 కోట్ల నిధులు వెనక్కి..

ఊర్లోకొస్తే..ఎమ్మెల్యేను నిలదీయండి..

మాజీ ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-నర్సంపేట



నియోజకవర్గ అభివృద్ధికై తీసుకొచ్చిన రూ.50 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులను రాజకీయ కుట్రతోనే వెనక్కి పంపించారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం విలేకరులతో పెద్ది మాట్లాడుతూ నాటి కేసీఆర్ ప్రభుత్వం 2023-2024 బడ్జెట్‌లో ఆమోదించిన ఎస్‌డీఎఫ్ నిధులను 3 జీవోల ద్వారా తాను నియోజకవర్గ అభివృద్ధికై తీసుకొచ్చిన రూ.50 కోట్లను రద్దు చేయించడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందన్నారు. కేసీఆర్‌ను ఒప్పించి మెప్పించి రూ.50 కోట్లను తీసుకొస్తే ఎమ్మెల్యే పనులు చేపట్టకుండా అడ్డుపడ్డాడన్నారు. జీవో 369 ద్వారా రూ.7.22 కోట్లతో 187 పనులు, జీవో 452 ద్వారా 102 పనులకు రూ.18.95 కోట్లు, ప్రొసిడింగ్ నెం.384 ద్వారా 533 పనులకై రూ.17 కోట్లను మంజూరు తీసుకొచ్చామని గుర్తు చేశారు. ఇదే బడ్జెట్ నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు రూ.10 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులు కేటాయిండం ఎలా చెల్లుబాటు అవుతుందని ప్రశ్నించారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఎమ్మెల్యే నియోజకవర్గానికి అదనపు నిధులను తీసుకరావాల్సింది పోయి ఉన్న నిధులను వెనక్కి పంపించిన ఘనుడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అని విమర్శించారు. ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి నిధులు తెచ్చే దుమ్ములేదని గానీ ఉన్న నిధులను రద్దు చేయించడం మూర్ఖత్వమే అవుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం, మార్పు అంటూ నర్సంపేట ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి వెనక్కికై కుట్రలకు పన్నడం ఎమ్మెల్యేకే చెల్లిందని దుయ్యపట్టారు. నర్సంపేట ప్రజలు విజ్ఞతతో ఒక్కసారి ఆలోచించాలన్నారు. తన హాయంలో అత్యధిక నిధులు తీసుకొచ్చి అద్భుతమైన అభివృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు ఇవ్వకపోగా తాను తీసుకొచ్చిన అభివృద్ధిని, ప్రాజెక్టులను వెనక్కి పంపించిందన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే రాజకీయ కుట్రను, అసమర్ధతను ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. త్వరలో అభివృద్ధి పనులకు సంబంధించి జీవోలను అభివృద్ధి పనుల వివరాలను ప్రజల ముందుంచుతామన్నారు. నిధులు రద్దు చేసి రాజకీయ కుట్రకు తెరలేపిన ఎమ్మెల్యేను నిలదీయాలని పెద్ది పిలుపునిచ్చారు.

నవత ఆటో యూనియన్ గౌరవాధ్యక్షుడిగా రంజిత్ రెడ్డి ఎన్నిక

నవతెలంగాణ- నెక్కొండ

నెక్కొండ మండల నవత ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డిని యూనియన్ ఎన్నుకున్నారు. ఆదివారం నెకొండలో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా రంజిత్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు మోడెం సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎంపికైన రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఆటో డ్రైవర్లకు అందే ప్రతి లబ్ది చేకూరేలా, అందేలా కృషి చేస్తానన్నారు. నవత ఆటో యూనియన్ అధ్యక్షుడు మోడెం సురేష్ మాట్లాడుతూ డ్రైవర్లకు హెల్త్ కార్డులు, ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు, ఇళ్ల స్థలాలు, ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యాలు ప్రభుత్వం నుండి ఇప్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో నవత ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు వడ్లకొండ శ్రీను ,ప్రధాన కార్యదర్శి పొదిల సుభాష్, శ్రీరంగం శ్రీనివాస్, బానోత్ బద్రు, వుల్లేరావు ప్రభాకర్, పిట్టల భిక్షపతి, కుమార్, సలీం, అమీర్ స్వామి, మల్లయ్య పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

నవతెలంగాణ-ములుగు



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం(నేడు) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో కోరారు. ఈ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు, 9 మండలాల తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, ఎంపిఓలు తప్పకుండా హజరు కావాల్సిందిగా ఆయన ఆదేశించారు.

గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం



పాపయ్యపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి ధనసరి అనసూయ సీతక్క

స్థల, భవన నిర్మాణ దాతలకు ప్రత్యేక అభినందనలు

నవతెలంగాణ-ములుగు

గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం వెంకటాపూర్ మండలం పాపయ్యపల్లి గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నిర్మించిన గ్రామపంచాయితీ భవనాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలసి ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయంను మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణం పెండింగ్‌లో ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, రూ.రెండు కోట్ల 15 లక్షల నిధులతో పాలంపేట రోడ్డు మరమ్మత్తులు చేయడం జరుగుతుందని, స్మశాన వాటిక నిర్మాణ పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. మంచి, చెడు, ప్రజల అవసరాలు, సమస్యలను దృష్టిలో ఉంచుకొని వాటిని పరిష్కరించుటకు కృషి చేస్తానని మంత్రి అన్నారు. ఈకార్యక్రమానికి వచ్చిన స్థానిక మహిళలకు మంత్రి సీతక్క రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా అందరూ ఆడబిడ్డల్ని గౌరవిస్తూ రక్షిస్తూ వారికి అండగా నిలుస్తూ అన్ని రంగాలల్లో వారికి ప్రోత్సాహం కల్పిస్తూ ఎదగనివ్వాలని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో అనేక గ్రామాలలో చాలా సంవత్సరాల క్రితం కొంతమంది దాతలు తమ భూమిని విరాళంగా ఇచ్చి గ్రామపంచాయతీ భవనాలు, ఆస్పత్రులు, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మించుటకు ఇచ్చి ప్రజల మనుషులను గెలుచుకునే వారని కాని నేడు ఈ కాలంలో కూడా గ్రామ పంచాయతీ భవనానికి భూమి విరాళంగా ఇవ్వడం చాలా సంతోషకరమని, గ్రామంలో సొంత నిధులతో భూమి తో పాటు భవనం నిర్మించి గ్రంథాలయం ఏర్పాటుచేసి బహుమానంగా విరాళంగా ఇచ్చిన తూడి రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రంథాలయం గ్రామంలో అనేక మంది యువతకు ఎంతో ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, సి ఈఓ సంపత్ రావు, పంచాయితీరాజ్ ఈఈ అజయ్ కుమార్, డిడబ్లుఓ స్వర్ణ లత లీనినా, ఎంపీడిఓ, ఎంపీఓ, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, కార్యదర్శి, ప్రజా ప్రతినిధులు, స్థల, భవన నిర్మాణ దాతలు, తూడి రవీందర్ రెడ్డి, సుకేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మందల లక్ష్మి (మాజీ సర్పంచ్) సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



తీజ్ పండుగ ముగింపు కార్యక్రమానికి మంత్రి సీతక్కకు ఆహ్వానం

నవతెలంగాణ-ములుగు

ములుగులోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్,స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) కి, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌ని, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ శ్రీజని తీజ్ నిమజ్జనం ముగింపు కార్యక్రమానికి గురువారం జరిగే కార్యక్రమానికి హాజరు కావాలని ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం కలసి కోరారు. ములుగు యందు జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలన్నారు. ఈకార్యక్రమంలో పోరిక మోహన్ లాల్ నాయక్, అంగోత్ రాజు నాయక్, పోరిక సునీల్‌కుమార్ కుమార్ పాడ్య, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

మంత్రి ధనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ - ములుగు

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ప్రజల కోసం సమాజం కోసం ఉమ్మడి హక్కుల కోసం పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్ లాంటి వారిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొని, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా జరపడం చాలా సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ మహనీయుల జీవిత చరిత్రను వారి త్యాగాలను గుర్తుంచుకోవాలని మర్చిపోతే మాత్రం మానవ మనుగడకు భవిష్యత్తు కష్టతరమవుతుందని , " నాకోసం పనిచేస్తే నాలోనే ఉండిపోతావు - జనం కోసం పనిచేస్తే జనంలో ఉండిపోతావ్ "అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ ప్రాంతంలోని ఖిలషాపూర్ అనే గ్రామంలో జన్మించారని పశువుల కాపరిగా ఉంటూ రాజుల సైన్యాలను వారి ఆగడాలను ఎదిరించి, అరికట్టి ఉమ్మడి హక్కుల కోసం పోరాడారని , అన్యాయాలను ఎదిరించిన ఆయన జీవిత చరిత్ర మనకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో గౌడ్ అన్నలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యల పరిష్కరించడం కొరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించేటట్లు చూస్తానని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన అవసరం ఉందని. ఒక మామూలు మనిషి తన కళ్ళ ముందు జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ఎదురించాలని ఉద్దేశంతోనే తనతో ఎలాంటి సైన్యం లేకున్నా ఆస్తి అంతస్తులు లేకున్నా అప్పటి ప్రభువులు అధిక పన్నులు వసూలు చేస్తుంటే వారిని ఎదిరించి దాదాపు అనేక కోటలను తన ఆధీనంలోకి తెచ్చుకొని ప్రజలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. రాజులు రాజ్యాలు అంతరించిన అనంతరం భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని నేటికీ ప్రజలకు సమస్యలు ఎదురవుతే స్థానిక అధికారులకు తెలియజేయాలని లేదా రాజ్యాంగబద్ధంగా ప్రజలు అధికారులను ప్రశ్నించవచ్చని తెలిపారు. స్థానిక గౌడన్న సమస్యలను తమ పరిధిలో ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అదేవిధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులకు కాటమయ్య 100 రక్షక కవచాలు మంత్రి అందచేశారు. అనంతరం కలెక్టర్‌కు మంత్రి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాస్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సిఈఓ సంపత్ రావు, ఎక్సైజ్ సిఐ సుధీర్‌కుమార్, బిసి కులస్థులు, బిసి సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



దామెరవాయి గ్రామాన్ని సందర్శించిన వైద్యాధికారి

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల దామెరవాయి గ్రామంలో గత మూడు నాలుగు రోజుల నుండి ఒళు నొప్పులతో కూడిన తీవ్ర జ్వరాలు గ్రామం మొత్తం వ్యాపించాయి. కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రంజిత్ వైద్య శిబిరం నిర్వహించి ప్రతిరోజు సందర్శించి పరిశీలిస్తున్నప్పటికీ జ్వరాలు తగ్గడం లేదు. ఆదివారం జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. వైద్యాధికారి రంజిత్, వైద్య సిబ్బందితో కలిసి దామెరవాయి గ్రామాన్ని సందర్శించి, ఇంటింటా సర్వే నిర్వహించారు. జ్వరాలతో బాధపడుతున్న 15 జ్వర పీడితుల రక్త నమూనాలు సేకరించి ములుగు టీ హబ్ కు పంపించారు. వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అప్పయ్య మాట్లాడుతూ ఇండ్లలో నీరు నిల్వ ఉంచుకోకూడదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా నీటి నిల్వలు మూడు రోజుల కంటే ఎక్కువగా ఉంటే జ్వరాలు వస్తాయని, ఎంత చేసిన ఫలితం ఉండదన్నారు. గ్రామంలోని వారందరూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రంజిత్, హెచ్ఈ ఓ సమ్మయ్య, హెల్త్ అసిస్టెంట్ మొగిలిపల్లి ముత్తయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుక్క స్వైరవిహారం.. ఆరుగురికి గాయాలు

మెరుగైన వైద్యం కోసం ఇద్దరిని ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ/వెంకటాపురం

కుక్క దాడిలో ఆరుగురు గాయపడ్డారు. ఈ సంఘటన ఆదివారం ఉదయం మండల పరిధిలోని నూగురులో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాలు. ఆదివారం ఉదయం కుక్క స్వైరవిహారం చేసింది. ముత్తయ్య, వెంకటేశ్వర్లు, మాణిక్యం, లక్ష్మయ్య, శిరీష, లక్ష్మయ్యలు కుక్క దాడిలో గాయపడ్డారు.108 వాహనం ద్వారా వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాల కు తరలించారు. ప్రథమ చికిత్స అందించిన అనంతరం కుక్క దాడిలో తీవ్రమైన గాయాలైన లక్ష్మయ్య, వెంకటేశ్వర్లను మెరుగైన వైద్య చికిత్స కోసం ఏటూరునాగారం తరలించారు.

అభ్యున్నతి సాధించాలంటే.. మత్తు పదార్థాలకు దూరంగా వుండాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

రాబోయే రోజుల్లో అభ్యున్నతి సాధించాలంటే మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ యువతకు ఉద్బోధించారు. ఆదివారం ఉదయం పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా 4కె రన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతోపాటు వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య, ఎన్పీడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి, జబర్దస్త్ ఫేం అదిరే అభి జెండా ఊపి ప్రారంభించారు. పోలీసు కమిషనరేట్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ఈ పరుగు అదాలత్ జంక్షన్ నుండి తిరిగి పోలీసు పరేడ్ గ్రౌండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ మత్తు పదార్థాలపై వ్యతిరేకంగా యువత ముందుకు సాగాలనే లక్ష్యంగా ఈ పరుగును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని, మత్తు పదార్థాలు వినియోగించినా, విక్రయించినా నేరమవుతుందన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారి సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. డ్రగ్స్ ఫ్రీ పోలీసు కమిషనరేట్ మనందరి లక్ష్యమన్నారు.

మత్తుపదార్థాలకు దూరంగా వుండాలి

కలెక్టర్ డాక్టర్ సత్య శారద

దేశ భవిష్యత్తు కోసం మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని యువతను వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు. మీ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే మీ కుటుంబసభ్యులను దృష్టిలో వుంచుకొని మత్తుకు బానిసలు కావొద్దన్నారు.

చిన్నచూపు చూడొద్దు

కలెక్టర్ పి. ప్రావీణ్య

మత్తు పదార్థాలను సేవించే వారిని చిన్నచూపు చూడకుండా వారిని చేరదీసి మత్తు పదార్థాల వినియోగం నుండి వారిని దూరం చేసేలా మనమంతా ప్రయత్నించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దన్నారు.

భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కె.వరుణ్‌రెడ్డి

మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ఎన్పీడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి యువతకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు రవీందర్, రాజమహేంద్రనాయక్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్‌కుమార్‌తోపాటు ఏసిపిలు, ఇన్స్‌పెక్టర్లు, ఆర్‌ఐలు, ఎస్సైలు, ఆర్‌ఎస్సైలు, పోలీసు జాగృతి కళా బృందంతోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. వివిధ పాఠశాలలు, కాలేజీలకు చెందిన విద్యార్థినివిద్యార్థులు ఈ పరుగులో పాల్గొన్నారు.



నగదు పురస్కారం ప్రధానం

4కె రన్‌లో పాల్గొని మొదటి మూడు స్థానాల్లో వచ్చిన యువతీ, యువకులకు నగదు పురస్కారాలను అందచేశారు. అత్యంత ఉత్సాహంతో యువతీ, యువకులు ఈ పరుగులో పాల్గొని విజయవంతం చేశారు.

ల్యాబ్ ను సీజ్ చేసిన వైద్యాధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ఓ మెడికల్ ల్యాబ్ ను ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సీజ్ చేశారు. గత గత రెండు రోజుల క్రితం పలు దినపత్రికలో వచ్చిన వార్త కథనాలకు వైద్యశాఖ అధికారులు స్పందించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, డిఎంహెచ్ఓ వెంకటరమణ ఆదేశాల మేరకు డిప్యూటీ డిఎంహెచ్‌వో గోపాల్ రావు ఆదివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ల్యాబ్ తనిఖీ చేశారు. ల్యాబ్ కొనసాగించేందుకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకపోవడంతో ల్యాబ్ ను సీజ్ చేశారు. వారి వెంట పోలీస్ కానిస్టేబుళ్లు అశోక్, హోంగార్డ్ తదితరులు ఉన్నారు.

అనుమతి లేని హాస్పటల్స్‌పై చర్యలు తీసుకోవాలి

వర్ధన్నపేట పట్టణంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ల్యాబ్ ను వైద్య ఉన్నతాధికారులు సీజ్ చేయడం హర్షనీయమమేనని, ఇలాంటి అనుమతి లేని హాస్పిటల్స్ జిల్లాలో పుట్టగొడుగుల్లా ఎన్నో పుట్టుకొస్తున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు, పలువురు ప్రముఖులు, మేధావులు విమర్శిస్తున్నారు.ఇ లా ఎన్నెన్నో విద్యా సంస్థలు, ఆసుపత్రులు, వర్తక వ్యాపార, వాణిజ్య రంగాల్లో సైతం నకిలీ దందాలు ఈ చీకటి ప్రపంచం లో జోరుగా నడుస్తున్న ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తం కావల్సింది పోయి, నిద్రావస్థలో ఉండటమే ఇందుకు ప్రధాన కారణమని బాహాటంగానే ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నకిలీ వ్యవస్థను రూపుమాపేందుకు నియంత్రణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మంత్రి సీతక్కను కలిసిన గెస్ట్ లెక్చరర్లు

మేనిఫెస్టో ప్రకారం వేతనాలు పెంచాలని వినతి

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 11 సంవత్సరాలుగా 405 కళాశాలలో సుమారుగా 1654 మంది అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ మినిమం టైం స్కేల్(ఎంటీఎస్) చెల్లించి తమ కుటుంబాలను ఆదుకోవాలని గెస్ట్ లెక్చరర్లు ఆదివారం రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అతిథి అధ్యాపకుల సంఘం రాష్ట్ర నాయకులు భాషవేణి దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా సేవలందిస్తూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద, మధ్య తరగతి విద్యార్థుల అడ్మిషన్ల నమోదు నుండి అత్యుత్తమ ఫలితాలను తీసుకు రావడం లో భాగంగా రెగ్యులర్, కాంట్రాక్టు లెక్చరర్‌లతో సమానంగా పనిచేస్తున్నాం. గతకొన్ని సంవత్సరాలుగా చాలిచాలని వేతనాలతో పనిచేస్తూ, ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి పాటు పడుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందు పరిచిన విదంగా సంవత్సర కాలానికి రూ.42000/- నెల వేతనం అమలు చేసి, ప్రస్తుత విద్యాసంవత్సరం నుండి మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ బదిలీల కారణంగా స్థానాలను కోల్పోయి ఇబ్బంది పడుతున్న అతిథి అధ్యాపకులను ఇతర స్థానాల్లో అడ్జెస్ట్ చేసి కొనసాగించాలని కోరారు. మంత్రి సీతక్క స్పందిస్తూ విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్య మంత్రి దృష్టికి తీసుకు వెళతానన్నారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు రామిని రణధీర్,రాజేందర్, లక్ష్మణ్, రాజు, సబిత, ములుగు జిల్లా అధ్యక్షులు కిరణ్, శ్రీనివాస్, కృష్ణ, నిషా, ప్రత్యూష, వందన, శ్వేత, కవిత, దివ్య, అనిత, నందిని తదితరులు పాల్గొన్నారు.



అక్రమంగా తరలిస్తున్న రూ.2.52 లక్షల టేకు కలప స్వాధీనం

నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధిలోని తిప్పాపురం అటవీప్రాంతం నుంచి వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 10 టేకు దిమ్మలను స్వాధీనం చేసుకున్నారు. మండల పరిధిలోని తిప్పాపురం పంచాయితీ అటవీ ప్రాంతం నుంచి టేకుకలప అక్రమంగా రవాణా చేస్తున్నట్లు అటవీశాఖ అధికారులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు. శనివారం రాత్రి అలుబాక ఫారెస్ట్ అధికారి చంద్రమోహన్ ఆధ్వర్యంలో తిప్పాపురం ఆటవీప్రాంతంలో కాపు కశారు. బోలోరో పికప్ వాహనం లో టేకుకలప తరలిస్తుండగా అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. వారిని చూసి వాహనాన్ని అక్కడ అపి అందులో ఉన్న వ్యక్తులు పారిపోయినట్లు అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. వాహనాన్ని పరిశీలించారు.10 టేకు దిమ్మలను గుర్తించి వెంకటాపురం అటవీశాఖ కార్యాలయానికి తరలించారు.1.876 టీఎంసీల కలప ఉనట్లు గుర్తించారు. వాటి విలువ సుమారు రూ.2.52 లక్షలు వుంటుందని ఫారెస్ట్ అధికారి చంద్రమోహన్ తెలిపారు.ఈ దాడుల్లో ఫారెస్ట్ బీట్ అధికారి, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

నవతెలంగాణ- శాయంపేట



నిరుపేదలు కార్పొరేట్ ఆస్పత్రుల్లో సొంత డబ్బులతో వైద్య చికిత్స చేయించుకున్నప్పటికీ, ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా తిరిగి డబ్బు లను చెల్లిస్తుందని, సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమని ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో లబ్ధిదారులకు మంజూరైన రూ.2 లక్షల 50 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం శాయంపేట గ్రామంలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మండలంలోని సూరంపేట గ్రామానికి చెందిన పగడాల రాజయ్య - శ్రీలత దంపతుల కూతురు లహరి విక్రమ్ వివాహం ఎస్వీకేకే ఫంక్షన్ హాల్‌లో జరుగగా స్పీకర్ మధుసూదన చారి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుర్రం రవీందర్, పిఏసిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే గౌస్, నాయకులు బుర్ర విజయ్, అడుప ప్రభాకర్, పల్లెబోయిన సారయ్య, బెరుగు రాకేష్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పద్మశాలి రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు

నవతెలంగాణ-ఆత్మకూరు



పద్మశాలి రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రశాంతంగా జరిగాయి. ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పద్మశాలి అధ్యక్ష ఎన్నికలు మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలను ప్రొసిడింగ్ అధికారి కందగట్ల రాము పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వెల్దే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుండి పద్మశాలి ఓటర్లు ప్రశాంతంగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారని 50 శాతం ఓట్లు పోలైనట్లు పేర్కొన్నారు. పోలింగ్ ఏజెంట్లు పద్మశాలి జిల్లా జాయింట్ సెక్రెటరీ ఇరుసడ్ల సదానందం, చిమ్మని భిక్షపతి, కొంపెల్లి రవీందర్, వెలదె జ్ఞానేశ్వర్, ఓటర్లకు క్రమ పద్ధతిలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సహకరించారు. ఈఎన్నికల్లో మండల పద్మశాలి సంఘం నాయకులు ప్రధాన కార్యదర్శి న్యాతకాని ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు పాపని రవీందర్, చిమ్మని దేవరాజు, బలభద్ర కిషోర్, కోశాధికారి వడ్డేపల్లి ప్రసాద్, యూత్ అధ్యక్షులు మార్త రంజిత్ కుమార్, పద్మశాలి ఆత్మకూర్ గ్రామ అధ్యక్షులు వడ్డేపల్లి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి మార్తకేదారి, కోశాధికారి జాగిలపు శ్రవణ్, కొండబత్తుల వేణుగోపాల్, డాక్టర్ డి కోటేశ్వర్ తదితరులు వినియోగించుకున్నారు.

ప్రశాంతంగా ముగిసిన టీఆర్‌పీఎస్ ఎన్నికలు

80.80 శాతం పోలింగ్

నవతెలంగాణ - శాయంపేట



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘతుం (టీఆర్‌పీఎస్) ప్రత్యక్ష బ్యాలెట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండల కేంద్రంలోని చేనేత సొసైటీలో టీఆర్‌పీఎస్‌రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు ఆదివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించారు. మండలంలో 712 మంది సభ్యులు ఉండగా, పరకాల 27, నడికూడ 25 మంది సభ్యులతో పాటు, సభ్యత్వ నమోదు చేసుకొని జాబితాలో పేరు లేని వారికి రిసిప్ట్ ఆధారంగా ఓటింగ్ వినియోగించుకోవడానికి ఎన్నికల అధికారులు అవకాశాన్ని కల్పించారు. మొత్తం 764 సభ్యులకు 625 మంది సభ్యులు ఓటు హక్కు వినియోగించుకోవడంతో 80.23 ఓటింగ్ శాతం జరిగినట్లు ఎన్నికల ప్రొసిడింగ్ అధికారి పసునూటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఓటింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి ప్రొఫెసర్ రామస్వామి సందర్శించి పరిశీలించారు. బ్యాలెట్ బాక్స్ కు సీల్ వేసి హైదరాబాద్ కు తరలించనున్నట్లు తెలిపారు. శాయంపేటలో జరిగిన టీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్ష పదవికి జరిగిన పోలింగ్ ప్రక్రియలో వల్లకటి రాజకుమార్‌కు భారీగా ఓట్లు నమోదైనట్లు ప్యానల్ వర్గం సభ్యులు తెలిపారు. ఈఎన్నికల్లో మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ కందగట్ల రవి సొసైటీ చైర్మన్ మామిడి శంకర్ లింగం, మాజీ ఎంపిటిసి వావిలాల వేణుగోపాలప్రసాద్, నాయకులు సామల మధుసూదన్, బాసాని లక్ష్మీనారాయణ, సదాశివుడు, దుంపేటి రమేష్, పల్నాటి జలంధర్, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు

ఈ నెల 21న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

నవతెలంగాణ- సుబేదారి

హనుమకొండ జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువకులకు మాత్రమే ఈ నెల 21న ములుగు రోడ్, ప్రభుత్వ ఐ.టి.ఐ క్యాంపస్, జిల్లా ఉపాధి కల్పన కార్యలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధికల్పన అదికారి ఎం.మల్లయ్య తెలిపారు. జోషిత రియల్ ఎస్టేట్, జ్యోతి వాటర్ ప్యూరి ఫైర్ కంపెనీలలో హైదరాబాద్ లోపని చేయవలసి ఉంటుందని, సాలరీ రూ.15వేల నుండి20 వేలు పొందవచ్చున్నారు. విద్యార్హతలు ఎస్ ఎస్ సి ఆపైన ఉండాలి. అర్హత ఆసక్తి గల యువకులు విధ్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపిలతో జిల్లా ఉపాది కల్పన కార్యలయం, ప్రభుత్వ ఐ.టి.ఐ క్యాంపస్ లో 21న ఉదయం 11గంటలకు జరుగు జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 7893394393 సంప్రదించాలని కోరారు.

ఐనవోలు శ్రీ మల్లిఖార్జున స్వామికి ఉత్సవ మూర్తుల విగ్రహాల ఊరేగింపు

రథం అందజేసిన దాత తాటికొండ-మల్లేశం దంపతులు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం శ్రీ మల్లికార్జున దేవస్థానం ఆవరణలో దేవస్థానం ఈవో అద్దంకి నాగేశ్వరరావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మీడియాతో మాట్లాడుతూ హనుమకొండ రెడ్డికాలనీకి చెందిన దాత తాటికొండ మల్లేశం-రమాదేవి దంపతులు దేవుడి పట్ల భక్తితో పాటు కుమారుల జ్ఞాపకార్థం ఐనవోలు శ్రీ మల్లిఖార్జున స్వామికి ఉత్సవ మూర్తుల విగ్రహాల ఊరేగింపు రథాన్ని 70 అడుగుల టేకు కర్రతో 10 అడుగుల పొడవుతో 6.5 వెడల్పు తో తయారు చేసి ఆదివారం అందజేశారని తెలిపారు. ఈసందర్భంగా ఉత్సవ విగ్రహాల ఊరేగింపు రథం ధాత తాటికొండ మల్లేశం-రమాదేవి దంపతులు మాట్లాడుతూ నా కుమారులు తాటికొండ రాజు, తాటికొండ రంజిత్‌ల జ్ఞాపకార్థం తనకు ఇష్టమైన ఆరాధ్యదైవమైన దేవుడైన శ్రీమల్లికార్జున స్వామికి ఉత్సవ విగ్రహాలను అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ఉప అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, మధుకర్ శర్మ, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

బీఆర్ఎస్ పార్టీ రూ.2 లక్షల ఇన్సూరెన్స్ అందజేత

నవతెలంగాణ -ఆత్మకూరు



ఆత్మకూర్ మండలంలోని అగ్రంపహాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త నాంపెల్లి రవీందర్ కొన్ని నెలల క్రితం విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరు చేసిన రూ.2 లక్షల చెక్కును రవీందర్ కుటుంబసభ్యులకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని వారి నివాసంలో అందచేశారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుత .పార్టీ కోసం పనిచేస్తూ ఏదైనా కారణంతో అకాల మరణం చెందితే ఆ కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవద్దనే బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రతి కార్యకర్తకు జీవిత భీమా చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పార్టీ బలోపేతం కోసం కృషి చేసే ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-పరకాల



పరకాల పట్టణ నియోజకవర్గ కేంద్రంలో విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గ పలు అభివృద్ధి, శంకుస్థాపనల కార్యక్రమాలపై జిల్లా అధికారుల సమీక్ష సమావేశం పరకాల పట్టణ కేంద్రంలో జరిగే సమావేశ కార్యక్రమానికి వచ్చిన రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ ల జిల్లా ఇన్‌ఛార్జ్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరకాల పట్టణంలోని అద్దె భవనంలో నడుస్తున్న ఎస్సీ బాయ్స్ హాస్టల్‌కు స్థలం కేటాయించి నూతన భవనాన్ని నిర్మించాలని, అదేవిధంగా పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని, హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని, ఆత్మకూరు మండల కేంద్రంలో గర్ల్స్ హాస్టల్ కు స్థలం కేటాయించి నూతన భవనాన్ని నిర్మించాలని, ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే మంజూరు చేసేలా ప్రత్యేక చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మడికొండ ప్రశాంత్, ఈశ్వర్, హేమంత్‌లు పాల్గొన్నారు.

అబివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..



రుణమాఫీపై ప్రతిపక్షాలు చేస్తున్న మాటలతో రైతులు మోసపోవద్దు
వైద్యులు స్థానికంగానే ఉండాలి
ఇరిగేషన్ శాఖ అధికారుల విధుల పట్ల అసంతృప్తి..
నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్‌తో ఉద్యోగాల భర్తీ
అభివృద్ధి పనులకు శంకుస్థాపన..
జిల్లా ఇన్‌ఛార్జ్‌మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-పరకాల

ప్రజా అభివృద్ధి సంక్షేమమే ఇందిరమ్మ రాజ్య ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల అసెంబ్లీ నియోజకవర్గ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి రూ.ఐదు కోట్ల అంచనా వ్యయంతో అమౄత 2.0 క్రింద మంచినీటి సరఫరా పథకం 800 కెఎల్‌ఈఎల్ఎస్ఆర్ నిర్మాణ అంచనా వ్యయం రూ.11.74 కోట్లతో అభివృద్ధి పనులను పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీ కార్యాలయ భవన ప్రాంగణంలో ప్రారంభించడానికి వచ్చిన రాష్ట్ర మంత్రి జిల్లా ఇన్‌ఛార్జ్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయ సమావేశ మందిరంలో పరకాల నియోజకవర్గ అభివృద్ధి జిల్లా అధికారుల రివ్యూ సమావేశాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొనగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధ్యక్షతన జిల్లా అధికారుల రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు అనంతరం విలేకరుల సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాన్ని అమలుపరుస్తుందన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని దేశ ప్రపంచ స్థాయిలో మొదటి స్థానంలో అగ్ర రాష్ట్రంగా ధనిక రాష్ట్రంగా నిలబెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో అభివృద్ధి శంకుస్థాపన పనులను ప్రారంభించిన వారి నిర్లక్ష్యంలో అభివృద్ధి దోపిడీ జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరకాల నియోజకవర్గ అభివృద్ధి జిల్లా స్థాయిలో ముందు ఉండేలా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక అభివృద్ధితో ముందడడం సంతోషదాయకమన్నారు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే పనులు ప్రారంభించి మొదటి అంతస్తు భవనాన్ని పూర్తిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. నెలలోపల పనులు పూర్తయ్యేలా స్థానిక ఎమ్మెల్యే కలెక్టర్ సంబంధిత వైద్యశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పనుల్లో వేగవంతం అయ్యేలా నాణ్యత ప్రమాణాలు పాటించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అదేవిధంగా సంబంధిత కాంట్రాక్టర్ ఇప్పటివరకు ఆగిన బిల్లులను వెంటనే చెల్లించేలా చూడాలని, పనుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించమన్నారు. స్థానిక వైద్యులు ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు జిల్లా కేంద్రాల్లో కాకుండా స్థానికంగానే ఉండాలని వైద్య సేవలు పట్ల నిర్లక్ష్యం వహించరాదని , పట్టణ గ్రామీణ స్థాయిల్లో వైద్యులచే మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజా ఆరోగ్య సమస్యలు రాకుండా చూడాలన్నా. నియోజకవర్గ పరిధిలోని పట్టణం నడికూడా ,దామెర, ఆత్మకూర్ సంఘం గీసుకొండ మండలాలకు సంబంధించిన ఇరిగేషన్ శాఖ అధికారులతో రైతులకు కాలువల ద్వారా నీటి పంపిణీ కార్యక్రమం పై అడగగా సరైన సమాధానం చెప్పకపోవడంతో ఇరిగేషన్ శాఖ అధికారులు విధుల పట్ల బాధ్యత ఉండాలని అలసత్వం వహించరాదని, గత పాలకుల నిర్లక్ష్యంతో అధికారులు బాధ్యతలను విస్మరించే పని చేయడం సరైందికాదని ఇకనుండి అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు .నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ కల్పన ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల విదేశీ పర్యటనలతో రాష్ట్ర లో పెట్టుబడి పెట్టేందుకు వందల కంపెనీలతో ఒప్పందం ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా వేల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్ల సమన్వయ సహకారంతో వరంగల్ జిల్లాను అభివృద్ధిలో ముందు ఉంచేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని, కాకతీయ టెక్స్టైల్ పార్కులో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఇవ్వడం జరుగుతుందని, అందులో మరీ ముఖ్యంగా మహిళలకే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని పరకాల నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోనేలా స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేయాలన్నారు. మిషన్ భగీరథ తో గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, రాష్ట్రస్థాయిలో మిషన్ భగీరథ పథకం ద్వారా మంచి నీటి పథకాన్ని 40 శాతం అమలు చేయలేదని అందుకు రాష్ట్ర ప్రభుత్వం అమృత 2.0 పథకంతో పట్టణంలో మంచినీటి సరఫరా పథకం కింద ఎనిమిది వందల కేఎస్ ఈఎల్ఎస్ఆర్ నిర్మాణ పనులను అంచనా విలువ రూ.11.74 కోట్లతో ఇంటింటికి మంచినీటి పథకాన్ని అందించాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు నిరంతర ప్రజాసేవలో ఉండి మంచినీటి సరఫరా పథకాన్ని అమలు చేయాలన్నారు. పరకాల పట్టణంలోని దామర చెరువు సమీప ముంపు ప్రాంతాల అభివృద్ధికి వెంటనే పనులు పూర్తి చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో అధిక వర్షాలు వస్తే ఎక్కడ జలమయం కాకుండా ప్రణాళికతో లోతట్టు ప్రాంతాల అభివృద్ధి పనులకు ముందస్తు చర్యలు తీసుకొని పనులు చేపట్టాలన్నారు. గౌడ కులస్తులకు కాటమయ్య దుస్తుల కిట్లులను పంపిణీ చేశారు. అదేవిధంగా పరకాల పట్టణ మహిళ ఆధ్వర్యంలో మంత్రివర్యులకు రాఖీ కట్టగా వారిని అభినందించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డికి ఘన సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీ డాక్టర్ కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఎమ్మెల్సీ సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి , కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత, రామకృష్ణ వైస్ చైర్మన్ రేగురి జయపాల్‌రెడ్డి, స్థానిక మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఆర్డిఓ డాక్టర్ కె.నారాయణ తహసీల్దార్,మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తా..

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-పరకాల



నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గ పట్టణ కేంద్రంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిచే రూ.5 కోట్ల నిధులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణం, అమృత 2.0 పథకంతో నీటి సరఫరా పథకాన్ని రూ.11.74 కోట్ల నిధులతో శంకుస్థాపన పనులను ప్రారంభానికి ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడిన అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఇందిరమ్మ రాజస్థాపనకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ప్రజా అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా పరకాల నియోజకవర్గ ప్రజల అభివృద్ధి సంక్షేమానికి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పట్టణ అభివృద్ధికి మంజూరైన రూ.11 కోట్ల నిధులతో ఓహెచ్ ఎస్ఆర్ ట్యాంకు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులను పూర్తిస్థాయిలో జరిగేందుకు ప్రగతి నివేదిక చేపట్టాలన్నారు. త్వరలోనే వంద పడకల ఆసుపత్రి పనులు పూర్తయి మొదటి ఫ్లోర్ లోనే వైద్య సౌకర్యాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. సెప్టెంబర్ మూడో వారంలో నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళ నిర్వహించి ఉద్యోగాలు పొందే విధంగా నిర్వహించడం జరుగుతుందని అందుకు యువత ఆసక్తితో ముందుకు రావాలన్నారు. మెగా టెక్స్‌టైల్ పార్కులో స్థానికులకే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని, నేషనల్ హైవేలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉండి నష్టపరిహారంతో పాటు ఇండ్లు కట్టిస్తామన్నారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి,పరకాల మున్సిపల్ చైర్‌పర్సన్ సోద అనితరామకృష్ణ ,హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు వరంగల్ మున్సిపల్ కమిషనర్ ,పరకాల మున్సిపల్ కమిషనర్ నరసింహ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-వేలేరు:



వేలేరు మండలంలోని శాలపల్లి గ్రామానికి చెందిన యువ కౌలు రైతు దామెర అనిల్ కుమార్ (31) పురుగుల మందు తాగి ఆత్మహ త్యాయత్నం చేసి ఎంజిఎంలో చికిత్స పొందుతూ మరణించిన విషాధకర సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకంది. మృతునితల్లి దామెర కోమల పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై ఎ.సురేష్ తెలిపారు. కోమల భర్త సమ్మయ్య 15 సంవత్సరాల క్రితం మరణించాడు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె, భర్త మరణించిన తరువాత కూలి చేసి పిల్లల్ని పోషించుకుంది. కుమార్తె వివాహం జరిపించింది. పెద్దకుమారుడు దామెర అనిల్ కుమార్ వ్యవసాయభూమి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. చిన్న కుమారుడు దామెర అశోక్ బైకు మెకానిక్, గత కొంతకాలంగా వ్యవసాయంలో నష్టం వచ్చిన కారణంగా అప్పులుఎక్కువై బాధ భరించలేక శనివారం సాయంత్రం పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం చెసుకోగా గమనించిన తల్లి ఇరుగుపొరుగు వారి సహాయంతో 108 వాహనంలో ఎంజిఎంకు తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. గ్రామంలోని స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రెండెకరాల భూమి కౌలుకు తీసుకుని పత్తి సాగు చేస్తున్నట్లు, పనులకోసం డోజర్ వాహనాన్ని కొనుగులు చేసి నడుపుతున్నట్లు తెలిపారు. తల్లి కోమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై ఎ.సురేష్ తెలిపారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి







నవతెలంగాణ-సుబేదారి

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాలు ఆదివారం సమ్మకత జిల్లా కార్యాలయము, కాన్ఫరెన్స్ హాల్ లో అధికారికంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో హనుమకొండ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉపసంచాలకులు జి.రాంరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కులసంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పుష్పాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం మన అందరికీ ఆదర్శనీయమని, అతను బహుజనులకోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. ఈ వారంలో జిల్లాలోని పాఠశాల, కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర అందరికీ తెలిసేటట్లు వ్యాసరచన కార్యక్రమం నిర్వహించి బహుమతులు అందజేశారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి ఆయన యొక్క ఆశయ సాధనాల గురించి తెలియ పరచాలని, సంపన్న వర్గాల ప్రజలందరు కలిసి జరుపుకోవాలన్నారు. ఈకార్యక్రమములో తాళ్ళపెల్లి రామస్వామిగౌడ్, గౌని సాంబయ్య గౌడ్, గుర్ర శ్రీనివాస్‌గౌడ్, చిర రాజగౌడ్ , బైరి లక్ష్మినారాయణ గౌడ్, గౌడ సంఘ రాష్ట్ర నాయకులు, కులసంఘాల నాయకులు, ప్రజలు, డీఆర్వో వైవీ గణేష్, ఆర్డీవో ఎస్.వెంకటేష్, బీసీ, వసతిగృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా:

బహుజనులంతా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని రాజస్థాపనే లక్ష్యంగా బహుజనులు ఉద్యమించాలి హన్మకొండ జిల్లా ముచ్చర్ల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ, జయంతి కార్యక్రమం ముచ్చర్ల గ్రామ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కమిటి కన్వీనర్ చిర్ర సుమన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పాల్గొని విగ్రహనికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం, బహుజన నాయకులు, పెరుమాండ్ల అనిల్, చల్ల వెంకటేశ్వర్లు, చిర్ర సత్యం, అరెల్లి సతీష్, చిర్ర శ్రావణ్, చిర్ర రాజేష్, శనిగరపు సుమన్, గుర్రం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి:

సర్వాయి పాపన్న ఆశయాలను సాధించాలని గౌడ సంఘం నాయకులు అన్నారు. ఆదివారం బస్టాండ్ కూడలి వద్ద, 374వ జయంతి ఉత్సవాల్లో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అ ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సీనియర్ నాయకులు గొడిశాల యాదగిరి గౌడ్, గొడిశాల రాజన్నగౌడ్, ఎల్కతుర్తి మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షుడు సుకినె సంతాజీ, వివిధ గ్రామాల నుంచి వచ్చిన గీతకార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్వాయి పాపన్న పేదల కోసం కొట్లాడిన తీరును పలువురు వివరించారు. ఎల్కతుర్తి తో పాటు గోపాల్‌పూర్, జీల్గుల, పెంచికలపేట, బావుపేట, దండేపల్లి గ్రామాలలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

నడికూడ:

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలను నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షుడు మార్క తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సర్దార్ పాపన్న గౌడ్ నేటితరం అతని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొయ్యడ నాగరాజుగౌడ్, మార్క లక్ష్మయ్య గౌడ్, కందాల దామోదర్ గౌడ్, పోశాల భిక్షపతి గౌడ్, నారగోని శ్రీనివాస్ గౌడ్, రాజు, అరవింద్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-వేలేరు:



మండలంలో మల్లికుదుర్ల గ్రామానికి చెందిన కత్తి సుధాకర్-సరిత దంపతుల కుమార్తె సందీప్త, ప్రశాంత్ గౌడ్ ల వివాహం ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ సోడాశపల్లిలో జరిగింది. ఇట్టి వివాహానికి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోధల రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి బాల్లే వెంకటేశ్వర్లు, వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కత్తి సంపత్ , కూడా మాజీ డైరెక్టర్ బిల్లా యాదగిరి , మాజీ వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ , మాజీ ఎంపిపి రవీందర్ యాదవ్, పల్లె రాజిరెడ్డి, నిరంజన్ రెడ్డి , లక్ష్మణ్ నాయక్, కత్తి దయాకర్, వెంకటేష్, కుమార్ యాదవ్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్ అవేర్‌నెస్-4కే రన్‌లో పాల్గొన్న వేలేరు గురుకుల విద్యార్థులు



నవతెలంగాణ-వేలేరు:

మండల కేంద్రం వేలేరులోని తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు ఆదివారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా ఆధ్వర్యంలో హనుమ కొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి అదాలత్ సెంటర్ వరకు ఏర్పరచిన డ్రగ్ అవేర్‌నెస్-4కే రన్‌లో వేలేరు ఎస్సై ఎ.సురేష్ చొరవతో విద్యార్థులు పాల్గొన్నారు. గత వారం రోజులనుండి పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు వేలేరు మండలంలోని కెజిబివి, టిఎస్ఆర్‌ఈఐఎస్, సెంట్ ఫ్రాన్సిస్ ఇంగ్లిష్ మీడియం తదితర పాఠశాలల్లో వేలేరు ఎస్సై ఎ.సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులకు డ్రగ్ అవేర్‌నెస్, మైనర్స్ డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాలు, మత్తుపదార్థాల అలవాట్ల వల్ల నష్టాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తుండడంవల్ల సమాజంలో ప్రతిఒక్కరి మన్ననలు పోలీస్ సిబ్బంది పొందుతున్నారు.

నాయబ్ తహశీల్దార్ ఆనంద్ సింగ్‌ను వెంటనే బదిలీ చేయాలి

నవతెలంగాణ-సుబేదారి



నాయబ్ తహశీల్దారు ఆనంద్ సింగ్ ని వెంటనే బదిలీ చేయాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ) అధ్యక్షుడు కొండ మల్ల రవి డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్, మండలంలోని నాయబ్ తహశీల్దారు ఆనంద్ సింగ్ సిబ్బందిని దుర్భాష లాడుతూ తిట్టడం పై చర్యలు తీసు కోవాలని కోరారు. ఈకార్యక్రమంలో హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శాంబరాజు, ఫరూక్ నగర్ మండల గిర్దావర్ ఎస్‌కె. సలీంపాషా సీనియర్ సహాయకులు వి.రామచంద్రారావు జూనియర్ సహాయకులు నరేందర్ ఎం.నరసింగరావు, కే.జ్యోతి ఎండీ.రసూల్ షరీఫ్ పి.నరేందర్ కె.రాములు కె.రమేష్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎంజీఎం హైస్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ లోని ఎంజీఎం హైస్కూల్ లో ఆదివారం రక్షా బంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ రాఖీ అనగా రక్షించడమని సోదరులు, సోదరీమణుల మధ్య ప్రేమానురాగాల అనుబంధాన్ని తెలియజేసేదని అన్నారు. ఉపాధ్యాయినిలు, ప్రిన్సిపాల్‌కు సహచర ఉపాధ్యాయులకు రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి ,గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ ,పిఇటి గార్లు పాల్గొన్నారు.

తోటి మిత్రుల ఆర్థికసాయం



నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని జడలపేట గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ బండారి ప్రభాకర్ అకాల మరణంచెందారు. ఆదివారం మృతుడి 1997 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు భార్య రజిత, కుమారుడు జస్వంత్, కూతురు సృజన, తల్లి రాధమ్మకు రూ.30000 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ప్రభాకర్ బాల్య మిత్రులు రఘుపతి శ్రీనివాస్, మధుకర్, రమణారెడ్డి, రవీందర్, రాంబాబు, దేవేందర్, దుర్గాప్రసాద్, నక్క రవి, రమేష్‌కుమార్, రవి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన చింతల శైలేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను తోటి బాల్యమిత్రులు పరామర్శించారు. అనంతరం వారు జమ చేసిన రూ.17 వేల నగదును మృతుడి కుమార్తెలు శ్రీజ, శ్రీనిధికి అందజేశారు. రానున్న రోజుల్లో మృతుడి కుమార్తెల పైచదువుల నిమిత్తం అండగా ఉంటామని మిత్రులు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మోత్కూరి శ్రీశైలం, చింతల కృష్ణ, బోల్ల రాజేందర్, ఆకుల సతీష్, గంగాధరి రాజు, గంపల మధుకర్, తుమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మృతి

నవతెలంగాణ-మహదేవపూర్

కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సీనియర్ నాయకుడు ఎండీ బషీరుద్దీన్ అహ్మద్(76) మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు అన్నారు. శ్రీపాదరావు రాజకీయాలలో ప్రవేశించిన నాటి నుండి కాంగ్రెస్ పార్టీ వెంట ఉంటూ పార్టీ కార్యక్రమాలలో క్రియాశీలకంగా వ్యవహరించి కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో ప్రధాన భూమిక పోషించాడని ఆయన సేవలను కొనియాడారు. సుమారు ఐదు దశాబ్దాల పాటు పార్టీకి సేవలందించడంతోపాటు పలువురికి మార్గదర్శంగా నిలిచిన బషీర్ అహ్మద్ ఆదర్శ ప్రాయుడని అన్నారు. ఆదివారం బషీర్ అహమ్మద్ కుటుంబసభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త బషీర్ ఖాన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

కొత్త చట్టాలు తీసుకు రావాలి : ఏఐఎస్ఎఫ్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి కొత్త చట్టాలను తీసుకురావాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ జడల రాజేశ్వరి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ నరేష్ ఎస్సై సంధ్య రాణి, పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ జడల రాజేశ్వరి, అముద్దపురం వైష్ణవి, రాధిక,మానస, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు.ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

సుభాస్ చంద్రబోస్ ఆశయాలు కొనసాగించాలి

నవతెలంగాణ-చిట్యాల

బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన సుభాస్ చంద్రబోస్ ఆశయాలను నేటి యువత కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అన్నారు. ఆదివారం జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన సుభాస్ చంద్రబోస్ వర్ధంతిని నిర్వహించారు. సుభాస్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏవైఎస్ నాయకులు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగేందర్, మండల నాయకుడు పర్లపెల్లి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బీఎంఎస్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జి, జేబీసీసీఐ మెంబర్ కొత్త కాపు లక్ష్మారెడ్డి, బీజేపీ అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి హాజరయ్యారు. అనంతరం బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. భూపాలపల్లిలో బీఎంఎస్ కార్యాలయ స్థాపనకు అప్పాని శ్రీనివాస్, టీం కషి ఎనలేనిదని అన్నారు. గత బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుండాలను పంపి ఎన్ని కుట్రలు చేసినా అప్పాని, టీం ఎదురొడ్డి నిలిచిందని అన్నారు. సిపిఆర్ఎంఎస్ ట్రస్ట్ సభ్యులుగా ఏబీకేఎంఎస్ జనరల్ సెక్రటరీ మాధవ నాయక్ ఉండడం గొప్ప అదష్టమని అన్నారు. అంతకుముందు ఏబీకేఎంఎస్ జనరల్ సెక్రెటరీ మాధవ నాయక్, బీఎంఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, బీఎంఎస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వై సారంగపాణీ మాట్లాడారు. లక్ష్మారెడ్డి నాయకత్వంలో అనేక హక్కులు సాధించినట్టు చెప్పారు. అనంతరం కీర్తి రెడ్డి మాట్లాడుతూ... కార్మిక సమస్యల సాధనకు బిఎంఎస్ కార్యాలయం అడ్డాగా మారుతుందని అన్నారు. అనంతరం బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణి బకాయిలు ఇప్పించాలన్నారు. అనంతరం బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో అప్పాని శ్రీనివాస్‌ను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీకేఎంఎస్ నాయకులు పులి రాజిరెడ్డి, రమాకాంత్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు వెలబోయిన సుజేందేర్, బ్రాంచి సెక్రటరీ రేణికుంట్ల మల్లేష్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ బర్ల నారాయణ , కోశాధికారి రఘుపతి రెడ్డి , బ్రాంచ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్ భూపాలపల్లి
సోమవారం ఆగస్టు 19, 2024
www.navatelangana.com

గణపురం సొసైటీ సీఈవో బిక్షపతి సస్పెన్షన్

నవతెలంగాణ-గణపురం

సొసైటీలో రైతుల రుణమాఫీ తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించిన గణపురం సహకార సంఘం సొసైటీ సీఈవో బిక్షపతిని శనివారం సాయంత్రం సస్పెండ్ చేశారు. ఐదు నెలల క్రితం సొసైటీ సీఈఓగా బిక్షపతిని నియమించారు ప్రభుత్వం 2018 నుండి రుణమాఫీ రైతులకు చేస్తామని ప్రకటించడంతో రైతులకు న్యాయం చేసేందుకు సీఈవో తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి రుణమాఫీకి దరఖాస్తు చేశాడు. దీంతో ప్రభుత్వానికి అనుమానం రావడంతో గణపురం సొసైటీపై ప్రత్యేక బృందంతో ఆడిట్ జరిపారు. వచ్చిన ఆడిట్ అధికారులు సొసైటీ అధికారులు తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించారని సున్నా పెట్టి వెళ్లిపోయారు. ఈ విషయంపై సీరియస్ తీసుకున్న అధికారులు సీఈవో బిక్షపతిని బాధ్యునిగా చేస్తూ సస్పెండ్ చేస్తూ కంప్యూటర్ ఆపరేటర్ విజయ్‌ని సీఈవోగా బాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వు జారీ చేశారు.

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

దోపిడీ వ్యవస్థకు ఎదురుతిరిగి పోరాడిన గొప్ప యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధ నకు కృషి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోరారు. దోపిడీ, భూస్వాముల, పెత్తం దారి వ్యవస్థకు ఎదురొడ్డి పోరాడిన గొప్ప ఉద్యమ కారుడని తెలిపారు. ఆదివారం స్థానిక ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా



డుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలోనే దోపిడి, భూస్వాముల పెత్తం దారి వ్యవస్థకు ఎదురు తిరిగిన గొప్ప బహుజన విప్లవకారుడు అన్నారు. సాధారణ గౌడ కుటుంబంలో పుట్టి వివిధ కులాలకు చెందిన 12 మంది స్నేహితులతో సైన్యాన్ని స్థాపించి 12 మంది నుండి 12 వేల మంది సైనికులను తయారు చేసి గోల్కొండ కోటపై యుద్ధం చేసి గోల్కొండ కోటలో జెండా ఎగరేసిన గొప్ప వీరుడని తెలిపారు. సమాజంలో నేటి యువత సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంక టేశ్వర్లు, బీసీ సంక్షేమ అధికారి శైలజ, టీపీసీసీ అధి కార ప్రతినిధి గాజర్ల అశోక్, పీసీసీ కోఆర్డినేటర్ మార్క విజయ్, అప్పం కిషన్, సంఘం నాయకులు బుర్ర కొ ముురయ్య, ప్రభాకర్, బుర్ర రమేష్, పెరు మాండ్ల తిరు పతి, బుర్ర కుమారస్వామి, ఏరుకొండ సంపత్, తాటి అశోక్, కుల సంఘాల నాయకులు ముద్దమల్ల భార్గవ్, సమ్మయ్య, జంపన్న, తదితరులు పాల్గొన్నారు.

వైద్యురాలిపై హత్యకు నిరసనగా విధులు బహిష్కరణ

నవతెలంగాణ-రేగొండ



కలకత్తాలోని ఆర్‌జీకార్ మెడికల్ కళాశాలలో పీజీ ట్రయినీ వైద్యురాలి హత్యా ఘటనను నిరసిస్తూ ఆదివారం రేగొండ ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది విధులు బహిష్కరిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకు మహిళలపై అత్యాచారాలు హత్యలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు కాపాడే వైద్యురాలిపై పై హత్యకు పాల్పడ్డ నిందితులను ఉరితీయాలని అన్నారు. ఇప్పటికైనా మహిళలపై అత్యాచారాలు, హత్యలకు పాల్పడకుండా మహిళలకు ప్రత్యేక చట్టాలను తీసుకొచ్చి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు విష్ణువర్ధన్, చందన, అస్మిత, సి హెచ్ ఓ లింగారెడ్డి వైద్య సిబ్బంది రమాదేవి వసంత, సదాలక్ష్మి యాది లక్ష్మి, దీన తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపనగౌడ్ జయంతి











నవతెలంగాణ-చిట్యాల

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం చిట్యాల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్‌గౌడ్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మొదటగా సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గౌడ సంఘం జిల్లా నాయకులు గుర్రపు తిరుపతిగౌడ్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, బుర్ర మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ... దళిత బహుజనులు అందరినీ ఏకం చేసి మొగులులను తరిమికొట్టిన చరిత్ర పాపన్నదేనని అన్నారు. గౌడ సంఘం నాయకులు బుర్ర రమేష్ గౌడ్ బుర్ర రవీందర్ గౌడ్ గుర్రపు రాజేందర్ గౌడ్ ఉయ్యాల రమేష్‌గౌడ్, బుర్ర రాజ్ కుమార్, బుర్ర సురేష్, బుర్ర సాంబశివుడు, బుర్ర నరేష్ కరుణాకర్, శ్రీనివాస్‌గౌడ్, ఆముదాలపెల్లి శ్రీనివాస్, కృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374 జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం చిట్యాల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్‌గౌడ్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. మొదటగా సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గౌడ సంఘం జిల్లా నాయకులు గుర్రపు తిరుపతిగౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ బుర్ర మల్లేష్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. పాపన్న సేవలను కొనియాడారు. గౌడ సంఘం నాయకులు బుర్ర రమేష్‌గౌడ్, బుర్ర రవీందర్‌గౌడ్, గుర్రపు రాజేందర్‌గౌడ్, ఉయ్యాల రమేష్‌గౌడ్, బుర్ర రాజ్ కుమార్, బుర్ర సురేష్, బుర్ర సాంబశివుడు, బుర్ర నరేష్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి టౌన్ : భారతదేశపు మొట్ట మొదటి బహుజన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని ధర్మ సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ అన్నారు ఆదివారం జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్, పుల్ల అశోక్ చిట్యాల మండల అధ్యక్షుడు నాగరాజ్, కాటారం మండల అధ్యక్షుడు కోర్రోళ్ళ శ్యామ్, గణపురం మండల కన్వీనర్ కుర్రి స్వామినాథన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

యాదవ మహాసభ ఆధ్వర్యంలో

యాదవ్ మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ మహాసభ నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల సంపత్ కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు పెంట సదానంద యాదవ్, నాయకులు దొంగ ఐలయ్య, వెంకీ యాదవ్, రాములు యాదవ్, నలిగేటి సతీష్ కుమార్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేగొండ గౌడ సంఘం ఆధ్వర్యంలో...

రేగొండ : రేగొండ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మోడెం ఉమేష్‌గౌడ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. గౌడ సంఘం అధ్యక్షులు మాడగని శంకర్, పోడేటి సుదర్శన్, గండి శంకర్, తడక మల్లేష్, మాడగని సురేష్, కత్తి శంకర్, గండి వెంకన్న ,పాలకుర్తి శ్రీను,బండి లింగ మూర్తి, కొండ తిరుపతి, కొండ మల్లయ్య, బండి రమేష్, గండి తిరుపతి, తాలపెల్లి సుధాకర్, తడక సతీష్, మోటాపోతుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

బహుజనలంతా ఏకం కావాలి

టేకుమట్ల : బహుజనలంతా ఏకమై బహుజన రాజ్య స్థాపనకై పనిచేసి అన్ని రంగాల్లో బహుజన జెండా ఎగుర వేయాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం బిక్షపతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పంగిడిపల్లి గ్రామంలోని గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని నిర్వహించారు. పొన్నం బిక్షపతి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అగ్రవర్ణాల వారు బహుజనులను విడదీసి అధికారం చలాయించడం, బహుజనులకు జరిగిన అన్యాయాలపై పోరాడి కిలశాపూర్ కోట మీద బహుజన జెండాను ఎగరవేసిన సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలన్నారు. సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బహుజన నాయకులు కోటగిరి సతీష్‌గౌడ్, కత్తి సంపత్‌గౌడ్, గునిగంటి మహేందర్‌గౌడ్, పెసరు రాజేష్ గౌడ్, నేరెళ్ల శ్రీనివాస్‌గౌడ్, బండి శ్రీనుగౌడ్, గొల్లపల్లి సంతోష్‌గౌడ్, పల్లెర్ల తిరుపతిగౌడ్, బొల్లికొండ రాజయ్య గౌడ్, బీనవేని శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో....

నవతెలంగాణ-గణపురం



సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఆదివారం గౌడ సంఘం అధ్యక్షుడు మార్క కొమురయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్ హాజరై మాట్లాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్ ల్యాదల్ల సమ్మయ్య గౌడ్ బండి నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు సహకరించాలి : ఎస్సై శ్రావణ్



నవతెలంగాణ-చిట్యాల

సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు సహకరించాలని ఎస్సై శ్రావణ్ కుమార్ ఆదివారం మండలంలోని గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. స్థానిక ఎస్సై శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, చిరు వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసి సిసి కెమెరాల ఏర్పాటు కోసం ఫెర్టిలైజర్స్ షాప్స్, కిరాణా షాపులు, ఇతర వ్యాపారుల వద్ద నుండి సీసీ కెమెరాల ఏర్పాటుకు సరిపోను రూపాయలు సహకరించాలని, కోరారు. గ్రామంలో ఎలాంటి వాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా దొంగతనాలు జరగకుండా నిఘా నేత్రాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. తప్పనిసరిగా గ్రామస్తులు అందరూ సహకరించాలని గ్రామస్తులందరిని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ సమ్మిరెడ్డి, పిసి సిబ్బంది అస్లాం జానీ, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఇన్చార్జి ఏకు రవిందర్, గ్రామస్తులు తణుకు శ్రీనివాస్, ఏరుకొండ రఘు, శ్రీరామ్ రాజేందర్, వనపర్తి స్వామి, అచ్చ భాస్కర్, జాలిగాపు రాజేష్, లక్ష్మీనారాయణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

జోలలు గుంజుకునే నైజాం కాదు

కాంగ్రెస్ పార్టీ మండల కోటగిరి సతీష్‌గౌడ్



నవతెలంగాణ-టేకుమట్ల

చిల్లర రాజకీయాలు చేస్తూ పూట గడుపుకుంటూ, బిచ్చగాళ్ల జోలలు గుంజుకునే నైజాం తనది కాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ అన్నారు. మండలంలోని కుందనపల్లి గ్రామంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తనపై బీజేపీ నాయకులు నిర్ధారణ లేని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అక్రమ ఇసుక రవాణా నిలిపివేయడం కోసం పోరాటం చేసి కేసుల పాలైనట్టు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ నాయకులు మానేరు నదిపై క్వారీలు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా చేస్తుంటే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులో కేసు కొట్లాడి గెలవడంలో కీలక పాత్ర వహించినట్టు చెప్పారు. అనుమతులు లేకుండా విచ్చలవిడిగా నడుస్తున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అని అన్నారు. కాంట్రాక్టర్లను, గ్రామ ప్రజా ప్రతినిధులను భయాందోళనలకు గురిచేస్తూ గ్రామ అభివృద్ధికి సహకరించకుండా ఇబ్బందులు పెడుతూ పూటగడుపుకునే వ్యక్తిని కాదన్నారు. ఇప్పటికైనా వ్యక్తిత్వం మార్చుకొని అభివృద్ధికి పాటుపడాలని బీజేపీ నాయకులను హెచ్చరించారు. కార్యక్రమంలో పొన్నం సాంబయ్య, ఆరేపల్లి తిరుపతి, పోల్సాని దేవేందర్‌రావు, మాదుగుల వీరయ్య, ఆర కొండ రాజయ్య, ప్రకాష్, అశోక్, తిరుపతి, శ్రీను, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డాక్టర్ చంద్రశేఖర్

నవతెలంగాణ-మహాదేవపూర్



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ మండల ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలని వర్షాకాలంలో వచ్చి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వర్షాకాలంలో నీటిని నిల్వ ఉండకుండా చూడాలన్నారు. నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెంది విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉంటుందని అన్నారు. ఇంటి పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఉన్నారు.

ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో 3 పాడి బర్రెలు, దూడ మృత్యువాత

నవతెలంగాణ - నర్మెట్ట

నర్మెట్ట మండలంలోని వెల్దండ గ్రామంలో వెల్దండ నుండి కేసిరెడ్డి పల్లెకు వెళ్లే దారిలో తీగల బావి వద్ద వంగ భూపాల్ రెడ్డికి చెందిన మూడు బర్లు, ఒక దూడ ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంకు గురై మృత్యువాతపడిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ప్రమాదం జరగడానికి పూర్తిగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం అని బాధిత రైతు ఆరోపిస్తున్నాడు. అక్కడి నుండి కరెంట్ పోల్స్‌ను తొలిగించి వేరే చోటికి మార్చాలని గతంలోనే విద్యుత్ అధికారులకు విన్నవించామని తెలిపారు. ఇంత వరకు అధికారులు స్పందించలేదని, దీంతో మూగజీవాలు మృత్యువాత పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ స్తంబాలను వేరే చోటికి తరలించాలని రైతులు కోరుతున్నారు.

రైతులకు అండగా ఉంటాం

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని రైతులు తమకు రుణమాఫీ కాలేదని నేడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు విన్నవించుకోగా తాను రైతులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ ఎగ్గొట్టి రైతులతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని అన్నారు. మొదటగా రైతు రుణమాఫీకి 49,500 కోట్లు అవసరం అని చెప్పి, మళ్లీ మాట మార్చి కేబినెట్‌లో రూ.31 వేల కోట్లు సరిపోతాయని చెప్పి, మళ్లీ మాట మార్చి బడ్జెట్ కేటాయించింది కేవలం రూ.26 వేల కోట్లు మాత్రమే అన్నారు. ఇందులో కూడా మూడు విడతల వారీగా చివరగా చేసిన రుణమాఫీ కేవలం రూ.17వేల కోట్లు మాత్రమే అన్నారు. ప్రభత్వం మాట మార్చి రైతులను మోసం చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రుణమాఫీ కాక ఆందోళనలో ఉన్న లక్షలాది మంది రైతులకు తాము అండగా ఉంటామన్నారు. రైతులు పిలుపునిచ్చిన ధర్నాకు తాను మద్దతు తెలుపుతున్నానని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో కనీసం పంట పండించుకునేందుకు రైతులకు సాగునీరు కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం దిగివచ్చి పూర్తిగా రుణమాఫీ చేసి రైతులకు సాగునీరు అందిఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి నాయకులు కోల్లూరి సోమన్న, సోమనర్సయ్య ,అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలి సంఘం ఎన్నికలు ప్రశాంతం

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుని ఎన్నికలు ఆదివారం మండల కేంద్రంలో ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్‌లో పద్మశాలీలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. పాలకుర్తి మండలంలో 489, కొడకండ్ల 116 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న పద్మశాలీలందరికీ పద్మశాలీల సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల సారయ్య కృతజ్ఞతలు తెలిపారు.

స్టేషన్‌ఘనపూర్ : డివిజన్ కేంద్రంలో శివునిపల్లిలో లయోలా పాఠ శాలలో పద్మశాలి రాష్ట్రస్థాయి అధ్యక్ష ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల్లో భాగంగా అధిక



సంఖ్యలో పద్మశాలి సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈకార్యక్రమంలో మామిడాల వెంకటే శ్వర్లు, సత్యనారాయణ, గడ్డం క్రిష్ణమూర్తి, సురేందర్, పసునూరి గణేష్, వెంకటేశ్వర్లు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కనకలక్ష్మి కుటుంబానికి కాంగ్రెస్ పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని ఈరవెన్ను గ్రామ మాజీ సర్పంచ్ కొమురోజు సోమన్న సతీమణి కనకలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఆదివారం కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమా రంగయ్య, జలగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నారగోని ఎల్లయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం గుమ్మడివెల్లి గ్రామంలో ఇటీవల గుండెపోటుతో గోసంగి శ్రీను మరణించారు. మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. మండల అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు డి. ఐలయ్య, మాజీ సర్పంచ్ కత్తుల శ్రీపాల్ రెడ్డి, నీలం మోహన్, గుర్రం బాలరాజు, బుషిగంపల ఆంజనేయులు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ గోసంగి కిష్టయ్య , మాజీ సర్పంచ్ బింగి జనార్దన్, మాజీ ఎంపీటీసీ వర్రే ఐలయ్య, గువ్వల రాం నరసయ్య, తదితరులు ఉన్నారు.

ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా రడపాక ప్రదీప్

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడుగా మండలంలోని శివునిపల్లి గ్రామానికి చెందిన రడపాక ప్రదీప్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఈమేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు జంగా నరసింహరెడ్డి, మండల అధ్యక్షులు సట్ల వెంకటరమణ, మండల ప్రచార కార్యదర్శి బూర్ల విష్ణు, ఇతర మండలాల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి సోమనాథుడి పేరు పెట్టాలి : పరసం

నవతెలంగాణ-పాలకుర్తి

తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుడి పేరు పెట్టాలని పట్టభద్ర రచయితల సంఘం(పరసం) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయం కు సోమనాధుని పేరు పెట్టడం సమంజసంగా ఉంటుందన్నారు. సురవరం ప్రతాపరెడ్డి పేరు పాలమూరు యూనివర్సిటీకి పెడితే బాగుంటుందన్నారు. తమ విజ్ఞాపనను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

'దుండగులను కఠినంగా శిక్షించాలి'

నవతెలంగాణ-మహబూబాబాద్



కలకత్తాలో ట్రెయినీ జూనియర్ డాక్టర్ మోమిత పై అత్యాచారం చేసి అఘాయిత్యానికి ఒడిగట్టి హత్య చేసిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం డిమాండ్ చేసింది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నర్సంపేట బైపాస్ రోడ్డు వద్ద ఆదివారం దుండగులపై చర్యలు తీసుకుని మోమిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని కోరుతూ క్యాండిల్ వెలిగించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఐద్వా అధ్యక్షురాలు కందునూరి కవిత, మహబూబాబాద్ టౌన్ ఐద్వా కార్యదర్శి చాగంటి భాగ్యమ్మ, కందుకూరి పద్మ, తిప్పర్తి విన్నమ్మ, బత్తుల సుమలత, మాదాసు రమణ, అంబాల రేణుక ముత్యాల దుర్గమ్మ తోట నాగమణి, తప్పెట్ల పద్మ, కోవాకుల దీప, బల్లేపల్లి నిర్మల, ఆకుల దీప, తావటం సంధ్య స్వాతి, సింధు, ఇటుకల సునిత తదితరులు పాల్గొన్నారు.

బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

సామాన్య కుటుంబం లో జన్మించిన బహుజన వీరుడు, పోరాట యోధుడైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజంలో రాణించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. ఆదివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయ సమావేశ మందిరంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతిప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని రఘునాథపల్లి మండలం ఖిలషాపూర్‌లో అతి సామాన్య గౌడ కుటుంబంలో జన్మించిన పాపన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం



పోరాడారని అన్నారు. శిస్తు వసూళ్లలో ప్రజలను పెడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూసి అన్ని వర్గాల పేద ప్రజల పక్షాన నిలిచి నిజాం ప్రభుత్వాన్ని ఎదురించి పోరాడిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను భావి తరాలకు తెలిపే విధంగా ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని అన్నారు. సమాజ హితం కోరిన పాపన్న గౌడ్ ఆదర్శ భావాలను నేటితరం పుణికి పుచ్చుకునేలా కృషి చేయాలన్నారు. అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ మాట్లాడుతూ 17వ శతాబ్ద కాలానికి చెందిన పాపన్న గౌడ్ స్వేచ్ఛ, సమానత్వం వంటి ఉన్నత ఆశయాలతో ఈ గడ్డ పై జన్మించడం మనందరికీ గర్వ కారణమన్నారు. పాపన్నగౌడ్ జీవన ప్రయాణం పూర్తిగా వైవిధ్య భరితమన్నారు. అంతకుముందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను స్మరిస్తూ తెలంగాణ సాంస్కృతిక సారథులు పాడిన పాటలు అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమాధికారి రవీందర్, రాష్ట్ర, జిల్లా గౌడ సంఘ నాయకులతో పాటు ఇతర వర్గాల నాయకులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో హక్కులను సాధించుకుందాం

జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయాలి : కేజీకేఎస్





నవతెలంగాణ-జనగామ

అమరుల స్ఫూర్తిలో హక్కులను సాధించుకుందామని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య అన్నారు. జనగామ జిల్లాలో ఆగస్టు 2 వ తేదీ నుండి నుండి అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర. జనగామ మండలం అమరులు దూడల నరసయ్య పసరమడ్ల గ్రామంలో ప్రారంభమై 12 మండలాలు రోజుకు ఒక మండలం తిరుగుతూ ఆదివారం రఘునాథ్‌పల్లి మండలం కిలాషాపూర్ గ్రామంలో ప్రారంభమైంది. మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్ టీసీఎస్ అధ్యక్షులు బండ మీది వెంకన్న అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఖిలాషాపురం గ్రామం నుండి రఘునాథపల్లి మండల కేంద్రం, నిడిగొండ గ్రామాల మీదుగా చైతన్య యాత్ర జనగామ పట్టణానికి చేరుకుంది. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాకు బైక్ ర్యాలీ ద్వారా చేరుకున్నారు. అనంతరం చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి బైకు ర్యాలీని ముగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు నడవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర ప్రతి సంవత్సరం లాగానే అన్ని జిల్లాల్లో నిర్వహిస్తున్నామని అన్నారు. హర్రాజ్ మామ్లాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి సొసైటీలు ఏర్పాటు చేసుకోవడం, నౌకర్ నామా లాంటి చట్టాలను రద్దు చేయించడం, ఎక్స్ గ్రేషియా, చెట్ల పెంపకానికి భూమి, పెన్షన్ తదితర హక్కులు సాధించిన చరిత్ర కల్లు గీత కార్మిక సంఘానిదేనని అన్నారు. దానికి నాయకత్వం వహించిన బొమ్మగాని ధర్మబిక్షం, యస్ఆర్ దాట్ల, తొట్ల మల్సూర్, బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య, వర్దెళ్లి బుచ్చి రాములు, పెరుమాళ్ళ జగన్నాథం, బొలగాని పుల్లయ్య ఘనగాని గౌరయ్య దూడల నరసయ్య అంబటి సత్యనారాయణ లాంటి ఎందరో అమర వీరులు అయ్యారని తెలిపారు. వారిని స్మరించుకుంటూ నేటి తరానికి వారి త్యాగాల గొప్పతనం వివరించారు. సేఫ్టీ మోకులు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు రూ. 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పన ఎక్స్ గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలన్నారు. మెడికల్ బోర్డు విధానం తొలగించి వృత్తిలో ఎక్కడ ప్రమాదం జరిగినా వర్తింప జేయాలన్నారు. బెల్టు షాపులను పూర్తిగా నిషేదించాలని కోరారు. కల్లులోని పోషకాలను, ఔషద గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌కు ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా రూ.4వేలు ఇవ్వాలన్నారు. ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి రూ.5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పోరేషన్ ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ప్రతి సొసైటికి చెట్ల పెంపకానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని కోరారు. నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ప్రతి జిల్లా కేంద్రంలో నెలకొల్పి యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై నెలకొల్పాలన్నారు. జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కనకంటి రాజయ్య, రాష్ట్ర గౌరవ సలహాదారులు భీమగొని చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు జొన్నగోని శ్రీనివాస్, వడ్లకొండ వెంకటేష్, బసవగాని మహేందర్, బండపల్లి శంకరయ్య, బైరగొని వెంకటయ్య, బాల్నే రాజయ్య, బుర్ర లక్ష్మీనారాయణ, కుర్ర రాజు, బుషిగంపల సమ్మయ్య, గైని శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ గూడ రవీందర్, మండల కార్యదర్శి కుటిగంటి రమేష్, టిసిఎస్ పగడపల్లి రాజు, పగిడిపల్లి కష్ణ, టి వీరస్వామి డి యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : మండలంలోని పెద్దమడురు గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహదాత బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్, గ్రామ గౌడ నాయకులు పాపన్న గౌడ్ విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల వారు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని, ప్రజాస్వామిక స్ఫూర్తితో పోరాడడం గొప్ప విషయమని కొనియాడారు. ప్రతిఒక్కరూ వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గోడిశాల నర్సయ్య, నల్ల ఉమేష్, మామిండ్ల ప్రశాంత్, పెదగోని సిద్దయ్య, కారుపోతుల సోమయ్య, కారుపోతుల సత్తయ్య, పెదగోని శ్రీను, చంద్రగిరి సంపత్, దూడల ఉపేందర్, కొండ మహేష్, కారుపోతుల మధు, గోడిశాల రాజశేఖర్, గోడిశాల శివ, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.







సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కణ

మండలంలోని సీతారాంపురంలో గౌడ కులస్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని జిల్లా బీఆర్ఎస్ నాయకులు, గౌడ సంఘ రాష్ట్ర నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, పల్లా సుందర్ రాం రెడ్డి, ఏలా సుందర్, బస్వ మల్లేశం తదితరులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ సుమారు 350 ఏళ్ల క్రితం ఆనాటి మొగల్ పాలకుల దౌర్జన్యాలకు , నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మరాఠ యోధుడు చత్రపతి శివాజీ సమకాలికులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. ముఖ్యంగా తెలుగు గడ్డపై తిరుగుబాటు చేసి 33 కోటలను జయించి స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేసి గోల్కొండ కోటను 6 నెలల పాటు పాలించిన గొప్ప బహుజన వీరులు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆనాటి సీఎం కెసిఆర్ ఆదేశాల మేరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించడంతో పాటు చారిత్రక ట్యాంక్ బండ్ పై వారి విగ్రహాన్ని ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చారన్నారు. రాష్ట్రంలో అన్ని కులాలకు మతాలకు వత్తుల ప్రోత్సాహానికి అనేక చర్యలు చేపట్టిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గ్రామ గౌడ నాయకులు బస్వ వెంకన్న, బస్వ రమేష్, బస్వ సోమయ్య, బస్వ జహంగీర్, పగిడిపల్లి సతీష్, బస్వ సతీష్, పెద్ది యాకన్న, మాటూరి సత్తయ్య, బస్వ సత్తయ్య, బస్వ నర్సయ్య, కొండయ్య, బస్వ కిష్టయ్య, ప్రభాకర్, తోరుపునూరి నర్సయ్య, సుధాకర్, మోలుకపురం సమ్మయ్య గౌడ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న బహుజన వర్గాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచాడని గౌడ సంఘాల ఐక్యవేదిక మండల అధ్యక్షులు మాటూరి యాకయ్య అన్నారు. బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో గల సర్దార్ సర్వాయి పాపన్న కాన్సర్ విగ్రహానికి గౌడ సంఘం నేతలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘాల ఐక్యవేదిక నాయకులతో కలిసి మాటూరి యాకయ్య మాట్లాడుతూ జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని కోరారు. గీత కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు హైదరాబాదులో గల ట్యాంక్ బండ్ పై సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని విద్యార్థులకు పాపన్న జీవిత చరిత్ర పై అవగాహన కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మూల వెంకటేశ్వర్లు గౌడ్, మాజీ ఎంపీపీలు కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, గుడ దామోదర్, నాయకులు పోశాల వెంకన్న, నలమాస రమేష్ గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, మొలుగూరి యాకయ్య గౌడ్ లతోపాటు కల్లుగీత కార్మిక సంఘం నాయకులు బండి కొండయ్య, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

లింగాలఘనపురం : దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గౌడ సంఘం నాయకులు మాట్లాడారు. అణగారిని వర్గాల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని, అటువంటి మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని బహుజన రాజాధికారంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్‌ల ఫోరం మాజి మండల్ అధ్యక్షుడు దూసరి గణపతిగౌడ్, మాజీ ఎంపీపీ బోయిని రాజుగౌడ్, ప్యాక్స్ చైర్మన్ బుసిగంపల ఉపేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి తీగల సిద్దు గౌడ్, ప్యాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు గౌడ్, నాయకులు ఎడ్ల రాజు, గుర్రం యాదగిరి, జంపయ్యగౌడ్, తిరుపతిగౌడ్, మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : వీరోచిత పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతిని డివిజన్ వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. గట్టు ఉప్పలయ్య, బంగ్లా శ్రీనివాస్ గౌడ్, గట్టు రమేష్, పులి శ్రీనివాస్, గట్టు చేరాలు, ఇల్లందుల శ్రీనివాస్, గట్టు క్రిష్ణ, వంశీ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఝాన్సీరెడ్డి జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదానం





నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే పరమావధిగా, సేవా కార్యక్రమాలతో నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల మన్ననలు పొందిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావులతో కలిసి కేక్ కట్ చేసి ఝాన్సీ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఝాన్సీ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ పేద విద్యార్థులను ఆదుకునేందుకు వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, తొర్రూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ప్రసాద్ రెడ్డి, జయపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయి కష్ణ, నలమాస రమేష్ గౌడ్, బొమ్మగాని భాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్‌నాయక్, ఐలేష్‌యాదవ్, మాజీ కోఆప్షన్ ఎండి సలీం పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు,దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-దేవరుప్పుల

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని సీతారాంపురం గ్రామంలోని అనాథ వృద్ధ శరణాలయంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకుడు మామిడాల తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నల్ల శ్రీరాములు మాట్లాడుతూ నాడు మొగలాయిల దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జన్మించిన రోజు, ప్రజలకోసం సేవ చేయడానికే పుట్టిన నాయకురాలు జన్మించినరోజు ఒకేరోజు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మండల పార్టీ కార్యాలయంలో మండల మహిళా నాయకురాలతో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్టీ, బీసీ సెల్ అధ్యక్షులు భూక్యా సజ్జన్‌నాయక్, కాడబోయిన గణేష్, మహిళా మండల అధ్యక్షురాలు బోగాల మాలతీ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు వరికెలా రతన్ జీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండు కృష్ణ, బోనగిరి యాకస్వామి, రెడ్డి రాజుల రమేష్, దావేరా అనిల్ కుమార్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, ఆశ్రమ నిర్వాహకులు బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-టేకుమట్ల

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వెలంపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెలంపల్లి గ్రామానికి చెందిన రాపాల రజిత(45) ఉదయం ఇంట్లో వంట చేస్తున్న క్రమంలో కూతురుతో గొడవ పడగా క్షణికావేశానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం చిట్యాల సివిల్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై ప్రసాద్ తెలిపారు.

సంక్షిప్త వార్తలు...

దుకాణదారులు సహకరించాలి : సీఐ



నవతెలంగాణ- మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలో రెండు ప్రధాన జాతీయ రహదారుల కలయిక రోడ్లపై వాహనాలు జాముగాకుండా దుకాణ దారులు సహకరించాలని మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆది వారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ప్రముఖ వ్యాపారస్తులతో అవగాహన సమా వేశాన్ని ఎస్సై బి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సిఐ రాజకుమార్ గౌడ్ హాజరై మాట్లాడుతూ మరిపెడ పట్టణ కేంద్రంలోని మెయిన్ రోడ్లపై ఉన్న దుకాణ దారుల ముందు వాహనాలు నిలపడం వల్ల జాతీయ రహదా రిపై వెళ్లే వాహనాలకు ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. షాపు యజ మానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్లపై వాహనాలను నిలపకుండా పోలీసు వారు చర్యలు తీసుకుంటారని అన్నారు. పట్టణ వ్యాపారస్తులు, వాహనదారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక వ్యాపారస్తులు, స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉచిత కంటి పరీక్షల నిర్వహణ



నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కార్యా లయంలో హనుమకొండ శరత్ లేజర్ ఐ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఇట్టే సోమారెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి శరత్ లేజర్ ఐ హాస్పిటల్‌లో ఉచితంగా చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ యాకుబ్, వంగపల్లి రాజలింగం, చెన్నోజు విజయ్ కుమార్, వీరభద్రం, సోమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న ముత్యాలమ్మ గుడి వద్ద ఆది వారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ప్రముఖులు, ఉద్యోగులు అధికారులు మహిళలు భారీగా తరలివచ్చి బోనాలు సమర్పించారు. ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ సతీమణి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ ఉమా మురళినాయక్ పాల్గొని బోనం సమర్పించారు. మహబూ బాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి బోనం పట్టుకుని ముత్యాలమ్మ గుడి వరకు ప్రదర్శనగా వెళ్లి బోనాలు సమర్పించారు.

మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో

మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో ముత్యాలమ్మ గుడిలో బోనాలు సమర్పించారు

బయ్యారం: ముత్యాలమ్మ బోనాల పండుగను మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వబ్రాహ్మణులు ముత్యాల మ్మను అలంకరణ చేసి బోనాలు సమర్పించారు.

అ'పూర్వ' సమ్మేళనం



నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో 2006-2011 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. అదే సమయంలో పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యా యులు, వివిధ ప్రాంతాలలో వేర్వేరు వృత్తి, ఉద్యోగాల్లో స్థిరపడ్డ విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా అదే బ్యాచ్ లో మృతిచెందిన మిత్రులను స్మరిం చుకుంటూ మౌనం పాటించారు. అనంతరం నాటి గురువులను సత్కరిం చారు. 18 సంవత్సరాల అనంతరం కలిసిన మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ మధుర స్మృతులను నెమరవేసుకున్నారు. నాటి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు సుద ర్శన్, ఎం రవి, బి రవి, వీరన్న, అధ్యాపకురాలు పుణ్యవతి, ఈ సమ్మేళన ఆర్గనై జింగ్ కమిటీ అధ్యక్షులు అజ్మీర అశోక్, కార్యదర్శి మోహన్, ఏ సుమన్, జే రామలక్ష్మణ్, హేమ్ము నాయక్, సురేష్, శ్రీకాంత్, రాజేందర్ నాయక్, మరో 50మంది విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థిని హత్యాఘటన నిరసన ర్యాలీ

నవతెలంగాణ-మహబూబాబాద్

కోల్కత్తా వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనా దుండ గులను కఠినంగా శిక్షించాలని సీపీఐ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో ఆది వారం మహబూబాబాద్ నెహ్రూ సెంటర్‌లో ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయసారధి మాట్లాడారు. పశ్చి మబెంగాల్ ప్రభుత్వం ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దీనిపై సమగ్ర విచారణ జరిపించి నేరస్తులను శిక్షించాలన్నారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. అత్యంత పాషవికంగా అత్యాచారం చేసి హతమార్చిన దుండగులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి శిక్షించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పురాణావతం కాకుండా చట్టాలను కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధిరెడ్డి, పెరుగు కుమార్, దేశపల్లి నవీన్, వెలుగు శ్రవణ్, కేదాసు రమేష్, తోట రాజకుమారి, పురం భాగ్యమ్మ, ఆబోతు అశోక్, మంద శంకర్, ఎండీ అలీమా సింగం ఉమా, జెల్లెంకి ఉమ, మిర్యాల మల్లికార్జున్, మేక వెంకటేష్, చిలువేరు వికాస్ తండా శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర విచారణ జరిపించాలి

తొర్రూరు : కలకత్తా రాష్ట్రంలో ట్రైనీ వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసి, హత్యచేసిన ఘటనపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి చే సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని ఉపాధ్యాయ సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని,పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం రాత్రి తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్యర్యంలో అమరవీరుల స్తూపం నుండి గాంధీ చౌక్, బస్టాండ్ సెంటర్ నుండి అమరవీరుల స్థూపం వరకు భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. వైద్య విద్యార్థిని కుటుంబాన్ని ప్రభు త్వాలు అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ముగిసిన 'పద్మశాలి సంఘం' ఎన్నికలు

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పద్మశాలి సంఘం అధ్యక్షుల ఎన్నికల్లో భా గంగా తొర్రూరు మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఎన్నిక ప్రశాం తంగా ముగిసిందని ఎన్నికల అధికారి మిట్టకూల రవి తెలిపారు. పెద్దవం గర, తొర్రూరు, దంతాలపల్లి మండలాల పద్మశాలీలు ఓటు హక్కు వినియో గించుకున్నారన్నారు. నేడు ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలు వెల్లడిస్తా మన్నారు. జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న, కోశాధికారి పెండెం రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి సోమశేఖర్, తొర్రూర్ మండల అధ్యక్షులు వెంకటే శ్వర్లు, ప్రధాన కార్యదర్శి పులేందర్, కోశాధికారి, పెద్ద వంగర మండల అధ్యక్షు లు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్, కోశాధికారి సంజీవ, మండల యువ జన సంఘం అధ్యక్షులు ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

గార్ల: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్ష అభ్యర్థి ఎన్నికలను మం డల కేంద్రంలో వర్తక సంఘం భవనంలో ఆదివారం ప్రశాంతంగా ము గిసింది. గార్ల, డోర్నకల్ మండలాలకు సంబంధించిన పద్మ శాలీలు 77 శాతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పద్మ శాలీలకు సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి, మండల అధ్యక్షులు అలవాల రామకృష్ణ, డోర్నకల్ మండల కార్యదర్శి కోదాటి రామారావు కృతజ్ఞతలు తెలిపారు. గార్ల, మండల ఎన్నికల అధి కారులు బేతి వెంకటేశ్వర్లు, మాచర్ల సుందర్ కుమార్, వీరబత్తిని శ్రీనివాసరావు, చెన్నా నరేష్, మాద శ్రీకాంత్, అలవాల పవన్ సోమంత్, పి సంపత్ కుమార్, శ్రీని వాసరావు, ఉత్తరయ్య, దార్న ముత్తయ్య, శ్రీనివాస్ తదితరులున్నారు.

మృతిచెందిన బాలుడు ఇంటికి వెళ్లి డీఎంహెచ్ఓ విచారణ



నవతెలంగాణ -ఇనుగుర్తి

మండల కేంద్రంలో ఇటీవల విష జ్వరంతో బాలుడు తూళ్ళ తరుణ్(4) మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా వైద్యాధికారి మురళీధర్ బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి విచారణ చేపట్టారు. కొంతకాలంగా విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో జ్వరాలు తగ్గేవరకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని వైద్య సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ గోపీచంద్, హెచ్ఈఓ బిక్షపతి, ఏఎన్ఎం, ఆశ వర్కర్ అల్లిక, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్‌కు ని'బంధనాలు' !

- తొర్రూర్ మున్సిపాలిటీలో
- లక్షల్లో పేరుకుపోయిన రుసుం

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో ఏ వ్యాపారం చేయా లన్న నిబంధనల ప్రకారం మున్సిపాలిటీ నుంచి ట్రేడ్ లైసె న్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. వివిధ వ్యాపార, వాణిజ్య, ప్రై వేటు విద్యాసంస్థలు, హోటల్లు, పెట్రోల్ బంకులు, ఇతర ఎలాంటి వ్యాపారాలు కొనసాగించాలంటే ఏటా రెన్యువల్స్ చేసి రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ అంతా ఎవరికివారు వ్యాపార సంస్థల యజమానులే సమీపంలోని మీ సేవలో తమ పూర్తి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసు కునే సౌకర్యం ఉంది. ఈ విధానాన్ని 2017 లోనే రాష్ట్ర ప్ర భుత్వం ప్రవేశపెట్టింది. ఇది అమలులోకి వచ్చిన తర్వాత ఏ యజమాని కూడా మున్సిపాలిటీకి నేరుగా వెళ్లి ట్రేడ్ లైసెన్స్ తీసుకునే పరిస్థితి లేకుండా పోయింది. చాలావరకు ఏదో ఒక దుకాణం ప్రారంభించి ఆ వెంటనే బ్యాంకు రుణం కోస మే ఈ లైసెన్సును పొందుతున్నారు. ఏటా రెన్యువల్స్ మా త్రం ముందుకు రావడం లేదు. తనిఖీల సమయంలో ము న్సిపల్ అధికారులకు కొందరు యజమానుల నుంచి సరైన సహకారం లభించడం లేదనే విమర్శలు ఉన్నాయి.

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో కనీసం 2000పైనే వివిధ వ్యాపార, వాణిజ్య దుకాణాలు, ప్రైవేట్ విద్యాసం స్థలు, ఆస్పత్రులు, పెట్రోల్ బంకులు తదితరాలు ఉన్నాయి. ఇప్పటివరకు కేవలం వందల సంఖ్యలోనే ఆన్లైన్ నమోదు చేసుకోవడం గమనార్హం. ఇక 2021- 22 ఆర్థిక సంవత్స రంలో 719 వ్యాపార సంస్థలకు గాను 10లక్షల29వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా రూ.4లక్షల71వేలు మాత్రమే వసూలు అయ్యాయి. అలాగే 2000-22-23లో 750 వ్యాపార సంస్థలకు గాను మొత్తం రూ.10లక్షల25 వేలు వసూలు కావాల్సి ఉండగా ఈ సంవత్సరం నూరు శాతం వసూలు అయ్యాయి. 2023- 24 ఆర్థిక సంవత్స రానికి గాను 829 వ్యాపార సంస్థలకు రూ.17లక్షల86వేలు వసూలు కా వాల్సి ఉండగా 9లక్షల51వేలు మాత్రమే వసూ లు అయ్యాయి. ఇలా ఏటా బకాయిలు పెరిగిపోతున్నాయి. 2024-25కి గాను 851 వ్యాపార సంస్థలకు గాను రూ.19లక్షల95వేలు వసూలు కావాల్సి ఉండగా ఇంకా రూ.14లక్షల15 వేలు వసూలు కావాల్సి ఉంది.

రాష్ట్రవ్యాప్తంగా 2017లో ట్రేడ్ లైసెన్సు విధానంపై ఆన్లైన్ నిర్వహణ బాధ్యతలు ఈ-మాస్‌కు అప్పగించారు. ఈ సంస్థ 2021 నవంబర్ వరకు కొనసాగినట్లు సమాచారం. ఆ తర్వాత సిజీజికి అప్పగించిన మొదటి సంస్థ నుంచి పట్ట ణ పరిధిలోని ఆయా దుకాణాల పూర్తి వివరాల డేటా ఇవ్వ కపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నట్లు సమాచారం. అసలు ఎన్ని దుకాణాలు ఉన్నాయి? ఎన్ని దుకాణాలు రెన్యు వల్ చేసుకోవాలి? తదితర వివరాలు లేకపోవడంతో ఇబ్బం దులు తలెత్తుతున్నాయి. మరోవైపు 2020 కరోనా సమ యంలో వ్యాపారం నడవక కొందరు దుకాణాలను శాశ్వతం గా మూసివేశారు. క్షేత్రస్థాయి పరిశీలనలో ఇవన్నీ బయటప డుతుండగా ఆన్లైన్లో డిలీట్ చేయడానికి మున్సిపల్ అధికారు లకు అవకాశం లేక తలలు పట్టుకుంటున్నారు. సదరు వ్యా పారి స్వయంగా దరఖాస్తు చేసుకోవాలనే నిబంధనతో ఏమి చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఇక ఆర్థిక సంవత్సరం ముగుస్తుండగా ఒక నెల ముందే రెన్యువల్సు చేసుకోవాలనే నిబంధనలను చాలా వరకు వ్యాపారులు పట్టించుకోవడం లేదు. ఆస్తి పన్ను మాదిరిగా తమకు రిబేటు ఇవ్వాలని కోరు తున్నారు. 11 నెలల ముందే ఫీజు ఎలా చెల్లిస్తామని వారు వాదిస్తున్నారు.

ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నాం

పట్టణ పరిధిలోని వివిధ వ్యాపార వాణిజ్య సముదాయాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నాం. ముఖ్యంగా ట్రేడ్ లైసెన్స్ కలిగిన వారు ఏటా నిబంధనల ప్రకారం ముందుగానే రెన్యువల్ చేసుకోవాలి. దీనికి సంబంధించిన రుసుమును ఆన్లైన్ ద్వారా చెల్లించాలి. కొత్తవారు తమ వ్యాపార వివరాలు వెబ్‌సైట్లో నమోదు చేసుకోవాలి. గడువులోగా రెన్యువల్ చేసుకోకపోతే జరిమానా పడుతుంది.



-పి శాంతికుమార్, కమిషనర్, తొర్రూరు మున్సిపాలిటీ

సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు కృషి

నవతెలంగాణ-మహబూబాబాద్

గీత కార్మికుల కోరిక మేరకు మహబూబాబాద్ లో సర్వార్ సర్దాయి పాపన్న విగ్రహ ఏర్పాటుతోపా టు, సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామని అదనపు క లెక్టర్‌లు లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్ అన్నారు. సర్దా ర్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆదివా రం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అ ధి కారి నరసింహస్వామి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్ర ధాన సమావేశ మందిరంలో పాపన్న జయంతి నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు హాజరై సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అ ర్పించారు. కేజీకేఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మారి నేని వెంకన్న, కేజీకేఎస్ నాయకులు గునిగంటి మో హన్, మోడం వెంకటేశ్వర్లు, బబ్బురి ఉప్పలయ్య పా నుగంటి వీరస్వామి, మొగుళ్ళ వెంకన్న శీలం సత్య నారాయణ, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



బహుజన విప్లవ జ్యోతి... : జనగామ ఏసీపీ

తొర్రూరు : బహుజన విప్లవ జ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న అని జనగామ ఏసీపీ కొండం పార్థ సారధిగౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి సందర్భంగా ఆదివారం తొర్రూరు లో గౌడ సహకార పరపర సంఘం, కౌండిన్య సహ కార పరపతి సంఘం, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్, కంఠమహేశ్వర సహకార పరపతి సంఘం, గోప మండల అధ్యక్షులు రాయపల్లి యాక య్య గౌడ్ సమన్వయంతో పాపన్న జయంతి ని నిర్వ హించారు. గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచం ద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠ్యపుస్తకాల్లో పాపన్న చరిత్రను లిఖించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక ఉపవాచకంగా పాపన్న చరిత్రను భావితరాలకు అందించాలని అన్నారు. పాపన్న మహారాజ్, విగ్ర హాన్ని ట్యాంక్ బండ్‌పై పెట్టాలని, జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా మార్చాలని డి మాండ్ చేశారు. వివిధ సహకార పరపతి సంఘం ప్రతినిధులు చామకూరి ఐలయ్యగౌడ్, తాళ్లపల్లి రమేష్‌గౌడ్, చీకటి రమేష్‌గౌడ్, దీకొండ శ్రీనివాస్ గౌడ్, నాగపురి అశోక్‌గౌడ్, కోటగిరి కుమార్ గౌడ్, ని మ్మల శేఖర్‌గౌడ్, జలగం శ్రీనివాస్ గౌడ్, కుంభ మ హేష్‌గౌడ్, జగన్‌గౌడ్, ఓం ప్రకాష్‌గౌడ్, నరసయ్య గౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవితం ఆదర్శం

- గిరిజన సామాజిక చైతన్య వేదిక
- వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవితం అందరికి ఆదర్శమని, ఆయన స్ఫూర్తితో పేదల పక్షాన పోరా డాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. ఆదివారం సీరోలు మండలం కొత్తూరు(సి) గ్రామం లో గ్రామ గౌడ సంఘం నాయకులు బొమ్మగాని మ ల్సూరుగౌడ్ అధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కిషన్‌నాయక్ హాజరై మాట్లాడుతూ తెలుగు గడ్డపై తిరుగుబాటు చేసి 33 కోటలను జయించి స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేసి గోల్కొండ కోటను ఆరు నెలల పాటు పాలించిన గొప్ప బహుజన వీరులు పాపన్న అని కొనియాడారు. అనంతరం కోత్తూరు (సి) గ్రామానికి చెందిన పలువురు పేద, బడుగు, బలహీన వర్గాలకు సహాయం చేసిన గుగులోతు కిషన్‌నాయక్‌ను గ్రామస్తులు సన్మానించారు. మాజీ సర్పంచ్ యానాల గంగాధర్‌రెడ్డి, నాయకులు మలి శెట్టి వేణు, పగడాల క్రిష్టారెడ్డి, వీరన్న గ్రామ గౌడ నాయకులు కోంపెల్లి రాములు, తండ సీతరాములు, కోంపెల్లి మల్లయ్య, బాబుగౌడ్, నరేష్, దయ్యాల వెంకటేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.











మరిపెడ : సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ని ఆదివారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్అండ్‌బి విశ్రాంతి భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బహుజన రాజ్యాధికారం కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. పాపాన్న జీవిత చరిత్రను పాలకులు పాఠ్యపుస్తకాల లో చేర్చకుండ కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. జి ల్లా కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్. తొర్రూరు డివి జన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్, టియుడబ్ల్యూ జే(ఐ జేయు) జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, చీకటి శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు, మాజీ ఎంపీటీసీ గంధ సిరి అంబ రీష, గోపా సంఘం మండల అధ్యక్షులు గంధసిరి కృష్ణ, భయగాని రామ్మోహన్ తదితరులు ఉన్నారు.

బయ్యారం : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి సందర్భంగా ఆదివారం మండలం లో గౌడ కులస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ని నిర్వహించారు. మండలంలోని కొత్తపేట, గంధంపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీలో గౌడ సంఘం అధ్యక్షు డు కొండ శ్రీను ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపేట కాంటమయ్య గుడి నుంచి గంధంపల్లి సర్వాయి పాపన్న విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపట్టారు.

సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు కృషి

ఇనుగుర్తి : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 17వ శతాబ్దంలో బహుజన రాజుగా ఉన్నాడని అంతటి మహనీయుని విగ్రహాన్ని ఇనుగుర్తి మండల కేంద్రం లో ఏర్పాటుకు కృషి చేస్తానని గోపా డివిజన్ అధ్యక్షు లు చిలువేరు సమ్మయ్యగౌడ్ అన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం అధ్యక్షులు కూటి కంటి మధు, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మహంకాళి రామ్ ఆధ్వ ర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. గోపాల్ డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పాల్గొని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీకొండ వెంకన్న, దార్ల రామ్మూర్తి, చిన్నాలకట్టయ్య, గుజ్జునూరి బాబురావు, గండు నాగన్న, బేతమల్ల చం ద్రయ్య, పరుపాటి రవీందర్ రెడ్డి, కందునూరి వెం కన్న, కందునూరి శ్రీను, కందునూరి కార్తీక్, గడ్డి అశో క్, వేముల శ్రీనివాస్, నాగేల్లి సుధీర్, గండి వీరేందర్, చిలువేరు సాయి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



గార్ల: గౌడ బానిసత్వం పై తిరుగులేని పోరాటం చేసిన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను స్థానిక నెహ్రూ సెంట ర్‌లో మండల గౌడ సంఘం అధ్యక్షులు తోడేటి శ్రీని వాస్‌గౌడ్, సమ్మయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడు కలలో భాగంగా పాపన్న చిత్ర పటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నివశిస్తున్న గౌడ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చి, తక్షణమే ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు అందించాలని, సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గౌడ సం ఘం జిల్లా నాయకులు తాళ్ళపల్లి కృష్ణ గౌడ్, మండల నాయకులు మండా రవిగౌడ్, తోడేటి విజయరా ముడుగౌడ్, సత్యనారాయణగౌడ్, కోల కుమార్‌గౌడ్, వెంకటరాజ్యంగౌడ్, ఉమేష్‌గౌడ్, వెంకట్‌గౌడ్, కె వెంకన్నగౌడ్, టి రవిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : ప్రతి ఒక్కరు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని జై గౌడ సేన మండల యువజన అధ్యక్షుడు దీకొండ శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అం బేద్కర్ చౌరస్తాలో పాపన్న గౌడ్ 374 జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు పాపన్న గౌడ్ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, ఓరిగంటి సతీష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షు డు బీసు హరికృష్ణ గౌడ్, అనపురం చంద్రమౌళి, గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు బొమ్మరి వెంకన్న గౌడ్, జై గౌడ సేన ఉపాధ్యక్షుడు అనపురం వినోద్ గౌడ్, కపాకర్‌గౌడ్, సతీష్‌గౌడ్ పాల్గొన్నారు.



పేదల పక్షపాతి ఝాన్సీరెడ్డి : కాంగ్రెస్

నవతెలంగాణ-తొర్రూరు

పేదల పక్షపాతి ఝాన్సీరెడ్డి అని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ సమ న్వయ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అన్నారం రోడ్డు లోని భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. దుబ్బ తండాలో కాంగ్రెస్ నాయ కులు ధారావత్ సోమన్న ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు ని ర్వహించి మొక్కలు నాటారు. ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య, తొర్రూర్ ము న్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కూరగాయల మార్కెట్ లో మున్సి పల్ వార్డు కౌన్సిలర్లు దొంగరి రేవతి శంకర్,బిజ్జాల మాధవి అనిల్, కంట యపాలెం రోడ్‌లో ఇరానీ చాయ్ నిర్వాహకులు, బస్టాండ్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం, గెస్ట్‌హౌస్‌లో మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్, కాంగ్రెస్ నాయకులు తూనం శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్య క్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో దుబ్బతండ నుండి పాలకేంద్రం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలో శాంతి కపోతాన్ని వదిలారు. సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాతోత్ హమ్య నాయక్, పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్,ాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, బాపురెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన, అన్నదాన కార్యక్రమాలు

పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం తొర్రూరు పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో మహిళా సంఘం నాయ కుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. యువజన కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరం, యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రావణ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అభిమా నుల మధ్య కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల తిరుపతిరెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గంజి విజయ పాల్ రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి, గంజి దేవేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సోమరాజు శేఖర్, జలకం శ్రీనివాస్, మెరుగు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : మండలం లోని నాంచారి మడూర్, వెలికట్టే, పెద్ద మంగ్యతండా, గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నియో జకవర్గ ఇన్‌చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ తొర్రూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, గ్రామ కమిటీల అధ్యక్షులు ఇమ్మడి శ్రీను, దేవేందర్ రాజ్, సంతోష్, సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు మంద నరేందర్ రెడ్డి, దీకొండ మధు, దీకొండ శ్రీనివాస్, వీరమనేని రమేష్, రామ్ లాల్ రాము, బంగారు రమేష్, రాధిక, వెంకన్నగిద్దె అనిల్ తదితరులు పాల్గొన్నారు

పెద్దవంగర: పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్, టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, హనుమండ్ల తిరుపతి రెడ్డితో కలిసి మాట్లాడుతూ.. పేదల పక్షపాతి ఝాన్సీ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి విజయ్‌పాల్‌రెడ్డి, నాయకులు రంగు మురళి, పొడిశెట్టి సైదులు, పూర్ణచందర్, బొమ్మెరబోయిన రాజు, ఓరుగంటి సతీష్, నగేష్ బీసు హరికృష్ణ, బానోత్ వెంకన్న, సత్తి రెడ్డి, అనపురం వినోద్, చిలుక దేవేంద్ర, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి : ఐఎఫ్టియు

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న వేలాది మంది పరిశుద్ధ కార్మికులకు 26 వేల కనీస వేతనం ఇవ్వాలని భారత కార్మిక సం ఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. ఆది వారం మున్సిపల్ కార్మికులతో యూనియన్ అధ్యక్షుడు మంగళపల్లి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రవి మాట్లాడారు. కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ పెరిగిన జనాభా కనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం గత జులై 1 నుంచి అమలుకు పూనుకున్న నూతన లేబర్ కోడ్ల వల్ల కార్మికుల హక్కులు హరించి వేయబడుతున్నాయని, వీటిపై ఐక్యంగా ఉద్యమాల నిర్వహణకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి అర్వపల్లి వెంకన్న, రామస్వామి, కుమార్, నరసింహ, మహేందర్, శేఖర్, సరోజన, విజయ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి

అఖిల భారత పద్మశాలి సంఘం మాజీ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం

నవతెలంగాణ - పర్వతగిరి



పద్మశాలీల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కషిచేయాలని అఖిల భారత పద్మశాలి సంఘం మాజీ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం కోరారు.నామినేటెడ్ పద్ధతిలో కాకుండా ప్రజాస్వామ్యయుతంగా వర్ధన్నపేట లోని శ్రీ అరబిందో పాఠశాలలో జరుగుతున్న పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల్లో ఆదివారం ఈగ మల్లేశం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఓటింగ్ సరళిని అడుగు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. దేశ చరిత్రలో ఓ కులసంఘానికి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించడం ఇదే తొలిసారని, పద్మశాలి సంఘం ఎన్నికలు అన్నికులాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న వారిలో సింహభాగం పద్మశాలీలేనని..అందుకే రాచరికబాటలో(నామినేటెడ్) కాకుండా ప్రజాస్వామ్యయుతంగా ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సరహకార సంఘాల చట్టాలకు లోబడి నిర్వహిస్తున్న రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల తర్వాత ఇదే పద్ధతిలో అన్ని రాష్ట్రాల్లోనూ ఎన్నికలు నిర్వహించిన తర్వాత జాతీయ స్థాయిలో అధ్యక్ష ఎన్నిక నిర్వహించుకోవడం జరుగుతుందని వివరించారు. క్షేత్ర స్థాయిలో పద్మశాలీలను సంఘటితం చేసి..బలాబలాలను ప్రభుత్వాల ముందు ఉంచి..అన్ని రంగాల్లో పద్మశాలీలకు దక్కాల్సిన వాటా, హక్కులను సాధించుకునేందుకే ఈ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీలకు ఆర్థిక, రాజకీయ పరమైన ప్రయోజనాలు కల్పించి..పద్మశాలీలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు మార్త సారంగపాణి, పెద్దూరి సంజీవరావు, పెద్దూరి రాజ్ కుమార్, పెద్దూరి ప్రభాకర్, పాశికంటి రామచంద్రం, అమతం వెంకటాద్రి, ఆడెపు శ్రీనివాస్, ఆడెపు ప్రకాష్, వడిచెర్ల సాంబశివుడు, పసునూరి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రజల్లోకి తీసుకుపోతున్నాం

తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతరాజు లాలయ్య

నవతెలంగాణ-పర్వతగిరి

అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్తున్నామని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతరాజు లాలయ్య అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో తక్షశిల జూనియర్ కళాశాలలో ఆదివారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతరాజు లాలయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను గ్రామస్థాయి వరకు విస్తతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం కషి చేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ అంబేద్కర్ సంఘాన్ని గ్రామ మండల జిల్లా రాష్ట్రస్థాయిలో పున నిర్మాణం చేయాలని నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ సౌకర్యం కల్పించేంతవరకు తెలంగాణ అంబేద్కర్ సంఘం సమరశీల పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు. విద్య వైద్య రంగాలలో ప్రభుత్వము ప్రైవేటు రంగాన్ని నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఎస్సీల జనాభా నిష్పత్తి ప్రకారము రిజర్వేషన్ల సౌకర్యం కల్పించేంతవరకు కూడా రాష్ట్రంలో ప్రజాసంఘాలతో కలిసి పోరాటాలు ఉధతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, రాష్ట్ర కార్యదర్శి తుదూరీ ఎల్లయ్య, అధికార ప్రతినిధి తుమ్మల సదానందం, హనుమకొండ జిల్లా కన్వీనర్ నమిండ్ల రవీందర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల మహేష్, ప్రజా సంఘాల నాయకులు వల్లందాస్ కుమార్, మామిండ్ల చెన్నయ్య, జిల్లా కార్యదర్శి తాటికాయల వివేక్, నాయకులు చింతా మురళి, హనుమకొండ సుధాకర్, దబ్బేట యాలాద్రి, మంద అమరేందర్, సంకినేని అనిల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో ఎమ్మెల్యే దొంతి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- నెక్కొండ

నెక్కొండ మండల కేంద్రంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి జన్మదిన వేడుకలు నెక్కొండ అంబేద్కర్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, రామాలయం చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, రాచకొండ రఘు, మాదాటి శ్రీనివాస్, గై లక్ష్మణ్, కొల్లి సుబ్బారెడ్డి, చల్లా శ్రీపాల్ రెడ్డి, రావుల మహిపాల్ రెడ్డి, షబ్బీర్, మహ్మద్ అన్వర్, మహ్మద్ అఫ్జల్, గంధం రాజు, ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్, తాడిపర్తి నాగేంద్రమ్మ రామారావు శిరీష పాల్గొన్నారు.

ఈనెల 21న కల్లెడ ఆర్‌డీఎఫ్‌కు త్రిపుర గవర్నర్ రాక

నవతెలంగాణ- పర్వతగిరి

పర్వతగిరి మండలం లోని కల్లెడ అర్ డి ఎఫ్ వనిత అచ్చుత పాయి జూనియర్ కళాశాలలో ఈ నెల 21 న అచ్యుత పాయి ఉపాధ్యాయుల నివాస సముదాయమును ప్రారంభించడానికి త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి రానున్నట్లు ఆర్ డి ఎఫ్ యాజమాన్యం తెలిపారు. ఈ కార్యాక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, అర్ డి ఎఫ్ సెక్రటరీ అడ్డాల వెంకట కిరణ్ పాల్గొననున్నారు. ఈ నేపథ్యం లో వత్తి విద్యా కోర్సులను ప్రారంభం చేయనున్నారని కళాశాల ప్రిన్సిపల్ అడేపు జనార్దన్ తెలిపారు.

నెక్కొండలో సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు

నవతెలంగాణ- నెక్కొండ

నెక్కొండ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతిని ఉత్సవాలను గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల గౌడ సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఉత్సవాల్లో భాగంగా జెండా ఆవిష్కరించి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. నెక్కొండలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ప్రతిష్టించే కార్యక్రమానికి సన్నాహాలు నిర్వహించామని, సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గడ్డం ఆనందం, తాళ్లపల్లి చెన్నకేశవులు, పలుసం పూర్ణచందర్ , గీరగాని శ్రీను , గడ్డం శ్రీను , గౌడ సంఘం నాయకులు పలుసం ముత్తయ్యమాజీ ఎంపీపీ సారంగపాణి, కొంకాల ఐలయ్య, గంధం రాజు, గంధం సుధాకర్, కక్కెర్ల శ్రీనివాస్, కక్కెర్ల నాగయ్య, పలుసం రాములు, కదురు జగన్, జనగ%శీ% సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క

నవతెలంగాణ- ములుగు



పర్యావరణాన్ని కాపాడేందుకు అధికారులు ప్రజలందరూ ఇంకో ఫ్రెండ్లీ పండగను నిర్వహించాలని ములుగు జిల్లా గ్రామీణ అభివద్ధి శాఖ అధికారి (డిఆర్డిఓ) సంపత్ రావు ఆదివారం తెలిపారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎకో ఫ్రెండ్లీ రాఖి నీ మంత్రి దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరించగా, మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. శ్రీజ, డిఆర్డిఓ సంపత్ రావు ఇతర అధికారులకు సహజసిద్ధమైన పువ్వులతో (న్యాచురల్ ఫ్లవర్స్) తయారుచేసిన రాఖీలను కట్టి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు అధికారులు ప్రజలందరూ ఈ విధంగా ఎకో ఫ్రెండ్లీ రాఖీ పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. చిన్న విషయాలు పెద్ద వ్యత్యాసాన్ని కలిగిస్తాయని వారన్నారు.

గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలి



కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, బుర్ర శ్రీనివాస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని ములుగు జిల్లా కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల మండలంలోని పస్రా గ్రామంలో పసర గౌడ సంఘం సోసైటి అధ్యక్షులు జక్కు పెద్ద రాజు కార్యదర్శి బుర్ర వేణు ఆద్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు బూర సురేందర్ పంజాల శ్రీనివాస్ బోట్టు పెద్ద మనషులు జక్కు నర్సయ్యగౌడ్ జక్కు మొగిళి లు హాజరు కాగా కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మాటాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు పర్చాలని ప్రతి గీత కార్మికుడికి సెఫ్టి మోకులు ఇవ్వాలని మోపేడ్ బైకులు ఇవ్వాలని 50 సంవత్సరాలు ప్రతి గీత కార్మికునికి 5000వేలు పింఛన్ ఇవ్వాలి. ఏజెన్సీ గౌడ్ లను గీత కార్మికులుగా గుర్తించి సభత్వం కార్డులు ఇచ్చి ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి నర్సయ్య గౌడ్ బొమ్మగాని శ్రీను శోభన్ జాని దోనికలమల్లేష్. కక్కెర్ల శ్రీను.ఆప్పి .మేర్గు సుధాకర్ బుర్ర వెంకన్న జక్కు రణధీర్ మేర్గు మణికంఠ మరియు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ..

నవతెలంగాణ - ములుగు

సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి సందర్భంగా ఆదివారం బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం లో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పులినర్సయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఈరోజు ఇచ్చిన సెఫ్టి మొకులు కల్లు గీత కార్మిక సంఘం గత మూడు సంవత్సరాలనుండి పోరాటాల ఫలితంగానే అని అన్నారు. తాటి చెట్లు ఎక్కుతున్న అందరికి సెఫ్టి మొకులు ఇవ్వాలని అలాగే అందరికి టూ వీలర్ బైక్ లు తక్షణమే ఇవ్వాలని ఏజెన్సీ లో కల్లు గీత వత్తి చేస్తున్నా గీత కార్మికుల కు అందరికి సెఫ్టి కిట్లు ఇవ్వాలని అన్నారు.కల్లు గీత కార్మికుల కు ఇచ్చిన హామీల హమలు కోసం కల్లు గీత కార్మికుల తో ముఖ్యమంత్రి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో కక్కెర్ల అశోక్



గౌడ్. ఎరుకలి గోవిందరాజులు గౌడ్ గడ్డం శ్రీధర్ గౌడ్, నరేష్ గౌడ్ జనగాం శ్రీనివాస్ గౌడ్, వేముల వేణు గౌడ్, పులి రమేష్ గౌడ్, కోటగిరి సురేందర్ గౌడ్, అరెల్లి రవిగౌడ్, మోట పోతుల రఘుపతి గౌడ్,జక్కు రాజు గౌడ్, గండు రాంబాబు గౌడ్, ఎరుకలి శ్రీనివాస్ గౌడ్ తో పాటు 100 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

రాఖీల కొనుగోళ్లతో మహిళలంతా.. బిజీ బిజీ..



నవతెలంగాణ-గోవిందరావుపేట

రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని మహిళలు రాఖీల కొనుగోలులో ఆదివారం బిజీ బిజీగా షాపింగ్ చేశారు. మండలంలోని పసర చల్వాయి గోవిందరావుపేట గ్రామాలలో సమీప గ్రామాల మహిళలు అధికంగా తరలి వచ్చి వారి వారి ఆర్థిక స్థోమతను బట్టి రాఖీలను ఖరీదు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం కావడంతో మహిళలు పెద్ద సంఖ్యలో సమీప గ్రామాల నుండి వ్యాపార కేంద్రాలకు చేరుకున్నారు. రాఖీలతోపాటు అవసరమైన తినుబండారాలను స్వీట్స్ ను ఖరీదు చేశారు. మరికొందరు తోబుట్టువుల కోసం డ్రెసలు చీరలు ఖరీదు చేయడంలో నిమగ్నమైపోయారు. రాఖీ పౌర్ణమి కి తిథులు నక్షత్రాల బెడద ఈసారి రాఖీ పౌర్ణమి కి తిథులు నక్షత్రాల బెడద పట్టుకుంది. స్థానిక పంచాంగ కర్తలు ఉదయం 5:30 తర్వాత నుండి 11 గంటల యాభై నిమిషాల వరకు రాఖీలు కట్టవద్దని ఈ మధ్యకాలం దోషకాలం అని మంచిది కాదని కొందరు తెలుపుతున్నారు. రాఖీలు కడితే ఉదయం ఐదున్నర గంటలలోపు కట్టాలని తర్వాత ఒంటిగంట తర్వాత నుండి సాయంత్రం వరకు కట్టుకోవచ్చని చెప్పడంతో ప్రజల్లో మిశ్రమ స్పందన నెలకొంది. దీని గురించి టీవీలోనూ పత్రికల్లోనూ ఇప్పటికే ప్రచారం కావడంతో తెలిసినవాళ్లు పాటించవచ్చని తెలియని వాళ్ళు ఎప్పుడైనా కట్టుకుంటారని మిశ్రమ స్పందన కనిపిస్తోందని అభిప్రాయ పడుతున్నారు.

వైద్య విద్యార్థి హత్యకు నిరసన ర్యాలీ

నవతెలంగాణ - పర్వతగిరి



పశ్చిమ బెంగాల్ ఓ వైద్య విద్యార్థిని పై అత్యంత క్రూరంగా అత్యాచారం చేసి, చంపిన ఘటనను నిరసిస్తూ ఆదివారం వర్ధన్నపేట పట్టణంలో యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిరసన, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండేటి శ్రీకాంత్, గుండె రాజు, మేకల చరణ్, మల్లెపాక అన్వేష్, బర్ల రాజు, కొండేటి సుబ్బు, దండు సాయి, జోసఫ్, గౌస్ పాషా, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని ఇల్లంద లో గౌడసంఘం ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షులు సమ్మెట లక్ష్మినారాయణ,ఆ సంఘం సభ్యులు సమ్మెట యాదగిరి, మోడెం కుమారస్వామి, పోశాల వెంకన్న, పెద్దగోని కవిరాజు, సట్ల భిక్షపతి, మడ్డి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకాంతం నియామకం

నవతెలంగాణ-పర్వతగిరి

బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన పట్టాపురం ఏకాంతం ఆదివారం నియమించబడ్డారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీ సిద్ధాంతాలకు,పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ అభివద్ధికి పాటుపడతానని ఏకాంతం తెలిపారు.నా నియామకానికి సహకరించిన బిజెపి శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వైద్య విద్యార్థినిపై జరిగిన అఘాయిత్యానికి ప్రభుత్వాలదే బాధ్యత

ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్

నవతెలంగాణ-కాశిబుగ్గ

కలకత్తాలోని వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం హత్యకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే పూర్తి బాధ్యత వహించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేదాసి మోహన్ అన్నారు. వైద్య విద్యార్థినిపై అత్యాచారం హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఎమ్మార్పీఎస్ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి వక్కల కుమార్ ఆధ్వర్యంలో కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్ లో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి హాజరైన కేదాసి మోహన్ మాట్లాడుతూ దేశంలో ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యుల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులకు సరైన వసతులు, రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ప్రతి హాస్పటల్ లో సీసీ కెమెరాలు, పోలీస్ చెక్ పోస్ట్ ల ఏర్పాటుతోపాటు ప్రైవేట్ సెక్యూరిటీ ద్వారా వైద్యులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ముల బిక్షపతి నాయకులు చింత జోసెఫ్, కేదాసి ప్రేమ్ సాగర్, బరిగేల యాకోబ్, ల్యాధల్ల ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి వరంగల్ జిల్లా నూతన కమిటీలో వర్ధన్నపేట నాయకులకు చోటు

నవతెలంగాణ - పర్వతగిరి

స్థానిక సంస్థల ఎన్నికలను దష్టిలో ఉంచుకొని బిజెపి వరంగల్ జిల్లా నూతన కమిటీ ని జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆదివారం ప్రకటించారు. పార్టీ కోసం కష్టపడుతూ పనిచేస్తున్న కార్యకర్తలకు పార్టీలో ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా గంటా రవికుమార్ తెలిపారు. ఇందులో భాగంగా వర్ధన్నపేట నాయకులు కొండేటి సత్యం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, జడ సతీష్ జిల్లా కార్యదర్శిగా, కుందూరు మహేందర్ రెడ్డి ని జిల్లా అధికార ప్రతినిధిగా, జిల్లా కమిటీలో స్థానం కల్పించినట్లు ఆయన ప్రకటించారు.

అమీనాబాద్ లో ఘనంగా దొంతి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చెన్నారావుపేట:

మండలం లోని అమీనాబాద్ గ్రామంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే స్వంత గ్రామం అమీనాబాద్ లో ఆయన చిన్న నాటి మిత్రులతో కలిసి జన్మదిన వేడుకల్లో భాణ సంచాలు కాలుస్తూ వారి యొక్క అభిమానాన్ని చాటుకున్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,అభిమానులు కేక్ కట్ చేసి మాధవరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..అనంతరం గ్రామంలోని మహిళలకు, వద్ధులకు పండ్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, మాజీ సర్పంచులు జాటోథ్ స్వామి, నాయక్ కిషన్ నాయక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అశోక్, మాజీ సర్పంచులు బండి బాలరాజు, రామచందనాయక్, మాజీ ఎంపీటీసీ భద్రు నాయక్, మాజీ ఉప సర్పంచ్ లింగుస్వామి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రవి నాయక్, హనుమా నాయక్, రాజేందర్, సతీష్, రవి, బాలు, వీరన్న బుర్రి మోహన్, శంకర్, కుమారస్వామి, చిరంజీవి దామోదర్, రవి,అబ్బయ్య రాజు గ్రామస్తులు పాల్గొన్నారు..





వర్షాలు పడాలని వరణుదేవునికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - పర్వతగిరి

వర్ధన్నపేట మండలం లోని ఇల్లంద గ్రామంలో ఆదివారం వర్షాలు పడాలని వరుణ దేవునికి మహిళలు ఉయ్యాల పాటలు పాడుతూ, వరణుదేవునికి ప్రత్యేక పూజలు చేశారు. వేసిన పంటలు వర్షాలు పడక ఎండిపోవడంతో అధిక ఎండతో ఇబ్బంది పడుతూ, వర్షాల కోసం ఎదురుచూస్తూ గ్రామాల్లో కప్పతల్లి ఆడుతూ, వరుణ దేవునికి ఉయ్యాల పాటలు పాడుతూ వర్షాలు సకాలంలో పడి చెరువులు కుంటలు నిండి మత్తల్లు పోస్తూ పొలాలు చేలకలు, పసిడి పంటలతో కళకళలాడాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామాల్లో వరుణ దేవునికి మహిళలు ఉయ్యాల నత్యాలతో పాటలు పాడి పూజలు చేశారు.

ఆటో బోల్తా పలువురికి గాయాలు

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ఆటో బోల్తా పడి పది మందికి గాయాలు అయిన సంఘటన ములుగు జిల్లా ఏటూరునాగారం- తాడ్వాయి మధ్యలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. మండలంలోని శంకరాజుపల్లికి చెందిన పది మంది తాడ్వాయి మండలంలోని నార్లాపూర్‌లో తన సమీప బంధువు మరణించడంతో దహన సంస్కారాల కోసం ఆటోలో ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అయితే వారిని హుటాహుటిన 108లో ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు. గాయపడిన వారు కన్నెబోయిన మల్లమ్మ, ఎర్రబోయిన నాగేంద్ర, తీగల సారమ్మ, ఎద్దుల మహేశ్వరి, పర్శబోయిన రమ, తీగల రమాదేవి, తీగల దుర్గ, తీగల కనకదుర్గ, అంతటి తిరుమలేష్, పర్శబోయిన ఓదేలు, ఎర్రబోయిన శ్రీలతకు గాయాలు అయ్యాయి.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

నవ తెలంగాణ-గోవిందరావుపేట



మండల కేంద్రంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని గీత కార్మికులు ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి పాపన్న పరిపాలనలో విజయాలను సంక్షేమాలను కీర్తించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పాలడుగు వెంకటకష్ణ సింగిల్ విండో డైరెక్టర్ జెట్టి సోమయ్య పెండెను హేమాద్రి పెండెం శ్రీకాంత్ సీతారాం శేఖర్ గోవిందరావుపేట గీత కార్మికులు కాసగాని బిక్షం గౌడ్ మల్లేష్ గౌడ్ వీరేష్ గౌడ్ రాజు గౌడ్ మల్లయ్య గౌడ్ స్వామి గౌడ్ కష్ణ గౌడ్ సారీ బాబు ఉప్పలయ్య పలువురు గీత కార్మికులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్లు గెలిచిన జట్టుకు బహుమతి ప్రధానం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోపసర పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కావొద్దు అనే కార్యక్రమ లో భాగంగా క్రితం రోజు నుండి నిర్వహించిన వాలీబాల్ పోటీలు ఆదివారం సాయంత్రం ముగిశాయి గెలుపొందిన జట్లకు బహుమతి ప్రధానం చేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుండి వచ్చిన టీమ్ లకు శనివారం మండల కేంద్రంలో వాలీబాల్ క్రీడలు ప్రారంభించినట్లు ఎస్సై కమలాకర్ తెలిపారు. క్రీడల ప్రారంభం సందర్భంగా ముఖ్య అతిధిగా ములుగు డి ఎస్ పి ఎన్. రవీందర్ హాజరు అయి పోటీలను ప్రారంభించటం జరిగింది. ఈ క్రమంలో డి.ఎస్.పి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస అయి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అని అందుకే వాళ్ళను చైతన్య పరచటం లో భాగంగా జిల్లా ఎస్పీ డాక్టర్. శభరిష్ ఐపీఎస్ ఆదేశాల మేరకుఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి యువత గంజాయి మత్తు పదార్థాల జోలికి పోవద్దు అని, గంజాయి ని నిర్మూలించడంలో తమకు సహాయ సహకారాలు అందించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులకు భోజన సదుపాయం కూడా కల్పించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసర సీఐ శ్రీ గద్ద రవీందర్ పి ఈ టి లు సురేందర్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు. వాలీబాల్ క్రీడా పోటీలలో బాగంగా ప్రథమ బహుమతి రంగాపూర్ గ్రామానికీ షీల్డ్ తో పాటు 5000/- రూపాయలు , ద్వితీయ బహుమతి చల్వాయి గ్రామానికీ షీల్డ్ తో పాటు తో3000/- రూపాయలు, తతీయ బహుమతి మోద్దులగూడెం గ్రామానికీ షీల్డ్ తో పాటు 2000/- రూపాయలు పస్రా ఎస్ ఐ అచ్చ కమలాకర్ చేతుల మీదుగా బహుకరించడం జరిగింది.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

నవతెలంగాణ-మంగపేట:



గౌడుల ఆరాధ్యదైవం సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్లో ఏజెన్సీ గౌడ హక్కుల సంఘం మండల శాఖ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని ఆ సంఘం జెండాను రావుల శ్రీనివాస్ ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ఏజెన్సీ గౌడ హక్కుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బూర లక్ష్మీనారాయణ జిల్లా అధ్యక్షుడు కారుపోతుల నరసయ్యలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హైదరాబాద్ రాజ్యాన్ని పరిపాలించిన బహుజన నాయకుడు మహోన్నత వ్యక్తి సర్వాయి పాపన్న అని అన్నారు. ఏటి సమాజంలో గౌడుల జీవితాలు వేదనాభరితంగా ఉన్నాయని ప్రభుత్వం గౌడుల అభివద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి ప్రత్యేక నిధులను కేటాయించి ఆదుకోవాలని వారు కోరారు. కులవత్తిని నమ్ముకుని జీవిస్తున్న గౌడులు పేదరికంలోనే మగ్గిపోతున్నారని గౌడ్ అన్నల ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ప్రభుత్వం కషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు లోడే శ్రీనివాస్, పూజారి రాజు గడ్డం మల్లయ్య, బండపల్లి గోపి రవి చామకూరి భీముడు, చీకట్ల ఏక స్వామి కారుపోతుల ఏకాంబరం చామకూరి కష్ణ సోమయ్య గాజుల వెంకటేశ్వర్లు పవన్ కుమార్, రావుల సత్యం రాజేశ్వరరావు మానుపల్లి వేణు శ్రీను దేవేందర్ మునిగాల రాజు తదితరులు పాల్గొన్నారు.

సోదర భావానికి చిహ్నం రక్షాబంధన్



నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

రక్షాబంధన్ అనేది అన్ని వర్గాల ప్రజలు ఒకరికొకరు తోడుగా ధైర్యంగా ఉండడానికి చిహ్నం అని ఉమ్మడి వరంగల్ జిల్లా హిందూ పరిషత్ విభాగ్ ప్రచారక్ కర్త విగ్నేష్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా హాజరైన ప్రజలు ఒకరినొకరు రాఖీ కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం విగ్నేష్ మాట్లాడుతూ ప్రజల్లో ఉన్న అపోహలను పోగొట్టుకొని సోదర భావాన్ని పెంచుకోవాలన్నారు .సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన తాడూరి రఘు దీన బంధ స్వామి గాదే లింగాచారి కత్తెర శ్రీనివాసులు కలిసి హిందూ సంప్రదాయం ఉట్టిపడేలా జైశ్రీరామ్ స్టిక్కర్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరీ శంకర్ నూక ప్రభాకర్ కోడి వెంకట్ అలవాల శ్రీను సూర్యనారాయణ సమ్మయ్య నూతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా భర్తపురం నరేష్ ఎన్నిక

నవతెలంగాణ -తాడ్వాయి

మండల కేంద్రానికి చెందిన భర్తపురం నరేష్ బిజెపి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భర్తపురం నరేష్ క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా, గతంలో బిజెపి మండల అధ్యక్షునిగా విధులు నిర్వహించారు. అంతేకాకుండా ఉమ్మడి భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు. పార్టీ సిద్ధాంతాన్ని నమ్ముకొని క్రియాశీలకంగా పనిచేస్తున్న నరేష్ కు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా మరో సారి బాధ్యతలు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అప్పగించారు. నూతనంగా ఎన్నికైన బిజెపి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి భర్తపురం నరేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతగా అప్పగించిన జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, అలాగే బిజెపి జిల్లా మండల నాయకులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల్లో నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి ప్రజా సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని, బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే విధంగా నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

నవతెలంగాణ
హనుమకొండ
సోమవారం | ఆగస్టు 19, 2024 | www.navatelangana.com

వైభవంగా పోచమ్మ బోనాలు

నవతెలంగాణ - శాయంపేట



శాయంపేట గ్రామంలోని రజక కులస్తులు శ్రావణమాసం రెండో ఆదివారాన్ని పురస్కరించుకొని అత్యంత వైభవంగా పోచమ్మకు బోనాలు సమర్పించారు. డిజె సౌండ్స్ నడమ మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకొని బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గొర్రెలు, మేకలు, కోళ్లను బలిచ్చారు. సల్లంగా చూడాలని వేడుకున్నారు. అనంతరం ఆచార సాంప్రదాయాలతో మడేలయ్యకు బోనం సమర్పించి గొర్రెపోతును బలిచ్చారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు నడిగోట్టు మొగిలి, సాంబయ్య పున్నం సదానందం, కొత్తపల్లి రవి, నవీన్, పైండ్ల రమేష్, కులస్తులు, మహిళలు పాల్గొన్నారు.



ఎంజెబిపి అల్యూమిని అసోసియేషన్ కమిటీ అధ్యక్షునిగా సూర్యనారాయణ ఎన్నిక

నవతెలంగాణ-శాయంపేట:

మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలలో భాగంగా ఆదివారం నూతన అల్యూమిని అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పూర్వ విద్యార్థులు , ఉపాద్యాయులు, ప్రస్తుత ప్రిన్సిపాల్ రేవతి సమక్షంలో మొదటి నూతన అల్యూమిని అసోసియేషన్ కమిటీ ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్షుడుగా బి. సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడుగా ఆర్. అమరేందర్, ప్రధానకార్యదర్శిగా యం.శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా గద్దె. వెంకటేశ్వరరావు, కోశాధికారిగా అమరేందర్ రెడ్డినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా డాక్టర్ సురేష్ బొంగోని, సజన్, శ్రీరామ్, డాక్టర్ వినయ్ బండారి సలహా కమిటీ సభ్యులుగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ సిద్దోజు ఓంబ్రహ్మం, జె. కొమురయ్య, హరి, టి.రేవతి, కె.సత్యనారాయణ సమక్షంలో మొదటి అల్యూమిని అసోసియేషన్ కమిటీని ఎన్నుకున్నారు. గురుకుల పాఠశాల అభివద్ధి కోసం ఈ కమిటీ నిరంతరం పాటుపడుతుందని తెలిపారు.

దివ్యాంగ విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేత

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ శివశంకర్ - కళ్యాణి దంపతుల కుమారుడు వేదాంశ్ సాయి మొదటి పుట్టినరోజు ను పురస్కరించుకొని ఆదివారం దివ్యాంగులకు, ఫుట్పాత్ మీద నివసించే అనాధలకు భోజనాన్ని సమకూర్చారు. హనుమకొండ పట్టణంలోని అతిధి దివ్యాంగుల ఆశ్రయములోని 42 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రెండు జతలు చొప్పున 84 యూనిఫామ్స్ ను శివశంకర్ దంపతులు పంపిణీ చేశారు. దివ్యాంగులకు భోజనాన్ని అందించారు. సాధారణ నిరుపేద కుటుంబంలో పుట్టిన శివశంకర్ పేద వారి కష్టాలను గుర్తించి తన కుమారుడి జన్మదిన వేడుకలను అట్టహాసంగా కాకుండా, దివ్యాంగుల సమక్షంలో జరుపుకోవడమే కాక, దివ్యాంగులకు బట్టలు, ఆహారం అందించినందుకు ఆశ్రమ నిర్వాహకులు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

చిన్నారిని ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-నడికూడ:



మండలంలోని కౌకొండ గ్రామానికిచెందిన గోల్కొండ చిన్ని లక్ష్మీ దంపతుల కూతుళ్లు, సంజన స్వాతి ల సారి పంక్షన్లో చిన్నారులను ఆశీర్వదించన బిఆర్ ఎస్ నడికూడ మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి. వారితోపాటు కౌకొండ గ్రామ కమిటీఅధ్యక్షుడు ముక్కెర రాజు, యూత్ అద్యక్షుడు ముక్కెర శ్రీధర్, గ్రామ ఆరేసంగం అధ్యక్షుడు పేర్వాల శరత్ బాబు, ఆరేకుల పెద్దమనిషి అల్లె భూపతి, నాయకులు గోల్కొండ రాజు, గోల్కొండ రవి, గోల్కొండ అశోక్. గోల్కొండ రమేష్, గోల్కొండ సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేడు కాకతీయ విశ్వవిద్యాలయ 48 వ వ్యవస్థాపక దినోత్సవం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ 48 వ వ్యవస్థాపక దినోత్సవన్ని పురస్కరించు కొని ఆగష్టు 19 వ తేది సోమవారం(నేడు) కాకతీయ విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో విస్తత ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వైస్ ఛాన్సలర్ ఇంచార్జ్ కరుణ వాకాటి, ఐ.ఎ.ఎస్ విచేస్తారని, యూనివర్సిటీ అఫ్ హైదరాబాద్ స్కూల్ అఫ్ మానేజ్మెంట్ స్టడీస్ సీనియర్ ఆచార్యలు, పూర్వపు ప్రో వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. రాజ శేకర్ "న్యాక్ అక్రిడిషన్ %-% ర్యాంకింగ్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్" అనే అంశం పై విస్తత ఉపన్యాసం చేస్తారని, ఈ కార్యక్రమానికి బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరు కావాలని రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

భిక్షమయ్య ఇంట్లో.. కొనసాగిన ఏసీబీ దాడులు..!



నవతెలంగాణ - మరిపెడ

కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ ఆలయంలో ఈవోగా పనిచేస్తున్న బిక్షమాచారి ఇంట్లో ఏసీబి అధికారులు ఆకస్మికంగా దాడులు చేసి తనిఖీ నిర్వహించారు. ఆదివారం మరిపెడ పట్టణ కేంద్రంలోని ఆయన నివాసంలో ఏసీబీ సీఐ ఎస్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీలో 70 వేల రూపాయలు నగతు, 27 తులాల వెండి, నాలుగు గ్రాముల బంగారం దొరికినట్లు తెలిపారు. అంతేగాక ఆఫీసుకు సంబంధించిన రికార్డులన్నీ తన ఇంట్లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ ఎస్ రాజు మాట్లాడుతూ గుంజేడు ముసలమ్మ ఆలయం పరిధిలో పూజ సమగ్రి దుకాణం నిర్వహించే బాధితుడు నల్లపు సాంబయ్య అనే వ్యక్తిని ఈవో బిక్షమాచారి 20వేల రూపాయలు లంచం డిమాండ్ చేయడం తో విసిగిపోయిన సదరు బాధితుడు ఏసీబీ ని ఆశ్రమించారని పేర్కొన్నారు . 20వెలు ఈవో కి ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నట్లు తెలిపారు. ఆయనపై నిఘా పెట్టిన ఏసీబి అధికారులు ఏకకాలంలో ఒకేసారి అటు గుంజేడు ముసలమ్మ ఆలయంలో డి.ఎస్.పి పి సాంబయ్య దాడులు చేయగా, అట్లాగే మరిపెడ(బంగ్లా) లోని ఆయన ఇంట్లో సీఐ ఎస్ రాజు ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. బిక్షమాచారి కస్టడీలో ఉన్నట్లు విచారణ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిబి సహాయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

టీఎస్ యూటీఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-సుబేదారి



మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సంఘాల మరియు మోడల్ స్కూల్ టీచర్ల రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి నారా శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. మోడల్ స్కూల్ టీచర్ల ప్రధానమైన డిమాండ్ లు మోడల్ స్కూల్స్ ప్రారంభించి 12 సంవత్సరాలు కావస్తున్న నేటికీ ప్రిన్సిపాల్, పిజిటి, టీజీటీ లకు ఒక్కసారి కూడా బదిలీలు జరగలేదు. రాష్ట్రంలో సుమారు 17 స్కూల్లలో రెగ్యులర్ స్టాప్ లేక హవర్లీ బేస్ టీచర్లతో స్కూల్లు నడుస్తున్నాయని కావున ప్రభుత్వం వెంటనే పదోన్నతులతో కూడిన బదిలీలు జరిపించాలి. అలాగే బదిళ్లకు అడ్డంకిగా ఉన్న కోర్టు సమస్యల్ని కూడా ప్రభుత్వం పరిష్కరించాలి. మోడల్ స్కూల్స్ ను విద్యాశాఖ డైరెక్టరీ లో విలీనం చేసి, 010 పద్దు ద్వారా వేతనాల్ని ఇవ్వాలి. మోడల్ స్కూల్లో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు కారుణ్య నియామకాలను చేపట్టాలి. హెల్త్ కార్డులను,మెడికల్ రియంబర్స్మెంట్ సౌకర్యాన్ని అందించాలి.వివిధ దఫాలుగా నియామకమైన టీచర్లందరికీ నోషనల్ సర్వీస్ కల్పించాలి.ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్, పిజిటి, టీజీటీల నియామకాలను చేపట్టాలి.హిందీ పీజీటీ పోస్ట్ ని ఏర్పాటు చేయాలి. పీజీటీలను జూనియర్ లెక్చరర్ గా అప్ గ్రేడ్ చేయాలని వారు తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పై సమస్యలను పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ సమావేశానికి లో టీ ఎస్ ఎమ్ ఎస్ టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్,. మహేష్, యూటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు జిల్లా సిహెచ్ రవీందర్ రాజు, వరంగల్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, సజన ప్రసాద్, టి పి టి ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సత్యనారాయణ,డి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎ. రామిరెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షులు ఎండి అయాజ్ ఖాన్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు కె .నీలాద్రి, ఎం. వెంకటేష్, రాజిరెడ్డి, అశోక్, సౌమ్య సుఖదలు పాల్గొన్నారు.

సజావుగా సాగిన పద్మశాలి సంఘం ఎన్నికలు

భారీగా ఓటింగ్‌లోపాల్గొన్న పద్మశాలీలు.

నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక రామాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట పద్మశాలి సంఘం అధ్యక్ష ఎన్నికలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వరసలో నిలబడిన పద్మశాలి కుల సభ్యులు ఆదివారం ఉదయం 7 గంటలకు మొదలైన బ్యాలెట్ ఓటింగ్ కొరకు క్యూ లైన్ లో నిలబడి శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకుంటూన్న పద్మశాలి కుల సభ్యులు.ఈ సందర్భంగా మరిపెడ మండల కుల పెద్దలు,కుల సభ్యులు మాట్లాడుతూ మునుపెన్నడూ జరగని విధంగా బ్యాలెట్ పేపర్ తో ప్రజాసామ్య భద్దంగా జరుగుతున్న ఈ ఎన్నికలు ఎలాంటి అపోహాలు లేకుండా ఇష్టమైన నాయకునికి వారు ఓటు వేసుకునే విధంగా మొదటిసారి పద్మశాలి కుల సంఘాలు మొదలు పెట్టినాయని ఈ విధానంలో సమర్ధులైన నాయకులను ఎన్నుకునే అవకాశం ప్రతి ఒక్కరికీ దక్కిందన్నారు.ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ విషయంలో పద్మశాలిలు అందరు సంతప్తిని వ్యక్తం చేస్తున్నారని అన్నారు.అలాగే ఎన్నికల్లో విజయం పొందిన సంఘ నాయకులు రాష్ట్రంలోని ప్రతి మారుమూల గ్రామంలో నివసిస్తున్న కుల సభ్యుల సమస్యలను పరిష్కరించే దిశగా ముందడుగు వేయాలని కోరారు.పద్మశాలి కులాల్లో చాలామంది నిరుపేదలు ఉన్నారని,వారికి మన కుల సంఘం తరుపున సాధ్యమైన సహాయం అందించి వారికి చేయూతను అందించాలని కోరారు.పద్మశాలి చేనేత కులాల్లో ఆత్మహత్యలు జరుగుతున్న విషయాలు మనందరం రోజు పేపర్లలో చూస్తున్నామని ముందు ముందు పద్మశాలి కులాల్లో ఆకలి చావులు,ఆత్మహత్యలు జరుగకుండా పేదవారిని గుర్తించి వారికి ప్రభుత్వం నుండి ప్రభుత్వ రాయితీ రుణాలు ఇప్పించి ఆదుకోవాలని,గత నాయకుల్లా కాకుండా పద్మశాలి సమాజ అభివద్ధికి నిత్యం శ్రమించి పద్మశాలి సమాజాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేలా సంఘ నాయకులు అహర్నిశలు కృషి చేయాలని అన్నారు.

మండలంలో సీమ పందుల చోరీ

నవ తెలంగాణ-బయ్యారం

మండలంలో దొంగలు రెచ్చిపోయారు. ఎస్సీ కాలనీ దామర చెరువు కట్ట వద్ద పెంచుతున్న 8 సీమ పందులను ఎత్తుకెళ్లారు. రాత్రి సమయంలో ఆటోలో వెళ్లి పందులను చోరీ చేశారు. దీంతో పందుల పోషణ దారుడు కొమిరి స్వామి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాలుగు లక్షల విలువైన పందులను దొంగలు తీసుకెళ్లినట్లు తెలిపారు. నిందితులను గుర్తించి తమకు న్యాయం చేయాలని కోరారు.

సేవ లాల్ సేన మండల అధ్యక్షులు గా సాయి కుమార్ ఎన్నిక

నవతెలంగాణ-గార్ల

సేవా లాల్ సేన వ్యవస్థాపక మండల అధ్యక్షులు గా గుగులోత్ సాయి కుమార్ ను,ఉపాధ్యక్షులుగా బానోత్ శ్రీను ల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం మాను కోట జిల్లా కేంద్రం లో జరిగిన సేవా లాల్ సేన జిల్లా సదస్సులో సేవ లాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు భూక్య సంజు నాయక్ సాయి కుమార్ కు నియామక పత్రాన్ని అందజేశారు.

సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల :

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374 జయంతి వేడుకలను మండల కేంద్రంలో బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు అనూప మహేష్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు గుండ సురేష్, జిల్లా మండల నాయకులు కంచ కుమారస్వామి ,వల్లాల ప్రవీణ్ , సాద సదానందం తదితరులు లు పాల్గొన్నారు. .